# తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక వార్త

## గ్రీవెన్స్‌డేకు అధికారులు డుమ్మా.



దొరవారి సత్రం, జూన్ 16, ప్రభాతవార్త: దొరవారి సత్రం ప్రభాతవార్త దొరవారి సత్రం మండల పరిధిలోని తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ డే కు ఖాళీ కుర్చీల నడుమున నడిచింది. ప్రజా సమస్యలు ప్రతి సోమవారం మండల స్థాయిలో అన్ని శాఖ అధికారులతో ఏర్పాటు చేయాలని అధికారుల ఆదేశించిన డివి సత్రంలో మాత్రం అన్ని శాఖ అధికారులు హాజరైన దాఖలు లేవని పలువురు అంటున్నారు. సోమవారం జరిగిన గ్రీవెన్స్ కు అన్ని శాఖ అధికారులు హాజరు కాకపోవడంతో కాళీ కుర్చీలతో గ్రీవెన్స్ ను ఏర్పాటు చేశారు తాసిల్దార్ శైలు కుమారి ఎంపీడీవో గోవర్ధన్ పంచాయతీ ఏఈ హౌసింగ్ ఏఈ ఏపిఎం ఆర్డబ్ల్యూసీ ఒకరు ఇద్దరు తప్ప తప్ప మిగతా శాఖ అధికారులు ఎవరూ కూడా విధులకు హాజరుపాకపోవడం పలుగురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి అన్ని శాఖ అధికారులు హాజరై విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించండి



పుంగనూరు, జూన్ 16, ప్రభాతవార్త అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఐఎఫ్టియు రాష్ట్ర కమిటీ సభ్యురాలు ప్రేమ కుమారి డిమాండ్ చేశారు. సోమవారం భోజన విరామ సమయంలో అంగన్వాడీ కార్యాలయం ఎదుట వారు ఆందోళనకు దిగారు. కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పేరుతో ఒక్కొక్కరికి రూ.15 వేలు చొప్పున తల్లులు ఖాతాలోకి జమ చేసి అంగన్వాడీ కేంద్రాల్లో పసి పిల్లలను తీర్చిదిద్దుతున్న అంగన్వాడీల మహిళల పిల్లలకు అమలు చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేస్తామని మాటిచ్చి మర్చిపోయారన్నారు. అంగన్వాడీ వర్కర్లను ఉద్యో గులుగా గుర్తించి అన్ని సౌకర్యాలు అంగన్వాడీలకు వర్తింప జేయాలని కోరారు.

### ప్రజా సమస్యల పరిష్కార వేదికకు

# అర్జీల వెల్లువ



తిరుపతి కలెక్టరేట్, జూన్ 16 ప్రభాతవార్త ః రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని వచ్చిన అంర్జీలను నాణ్యతతో పరిష్కారం చూపి మానవతా దృక్పథంతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన పీజీఆర్ఎస్‌లో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగిన కార్యక్రమానికి మారుమూల ప్రాంతాల నుంచి 307 అర్జీలు అందాయి. ఈ అర్జీలను నిర్దేశిత గడువులోపు బాధితులకు పరిష్కారం చూపాలని జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయి సిబ్బందిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వివిధ ప్రాంతాల నుంచి అర్జీ దారుల నుంచి వినతులను స్వీకరించి ఆన్‌లైన్ నమోదుతో అర్జీదారులకు రసీదులు అందించారు. ఈ కార్యక్రమంలో జేసీ శుభం బన్సల్, జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, స్పెషల్ డెప్యూటీ కలెక్టర్లు దేవేంద్రరెడ్డి, సుధారాణి, రోజ్‌మాండ్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డెక్కిన మామిడి రైతులు

### - పర్మిట్లు జారీ చేయని పల్ప్‌ఫ్యాక్టరీ యాజమాన్యం



పల్ప్ ఫ్యాక్టరీ వద్ద పర్మిట్ల కోసం బారులు తీరిన రైతులు.





నలగాంపల్లి వద్ద హైవేపై రోడ్డెక్కిన మామిడి రైతులు

బంగారుపాళ్యం, జూన్ 16 ప్రభాతవార్త: మామిడి రైతులు మామిడి పంటను పల్ప్ ఫ్యాక్టరీకి తరలించడానికి అవసరమైన పర్మిట్లను పల్ప్ ఫ్యాక్టరీ యాజమాన్యం జారీ చేయకపోవడంతో మామిడి రైతులు ఆగ్రహించారు. ప్రభుత్వం మామిడి రైతులకు సత్వరం పర్మిట్లు జారీ చేసి పంటను కొనుగోలు చేయాలని స్పష్టంగా ఆదేశించినప్పటికీ పల్ప్ ఫ్యాక్టరీలు ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తుండటంపై రైతులు ఒక్కసారిగా రోడ్డెక్కారు. తమకు సత్వరం న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. వివరాలిలా వున్నాయి. మండలంలోని నలగాంపల్లి వద్ద వున్న సన్ గోల్డ్ పల్ప్ ఫ్యాక్టరీ మామిడి పల్ప్‌ను ప్రతి ఏడాది తయారు చేస్తోంది. ఈ సీజన్‌లో ఈ ఫ్యాక్టరీకి సైతం మామిడి కాయల కొనుగోలు చేయడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. అలాగే మండలంలో మొగిలి సమీపంలో శ్రీని ఫుడ్ పార్క్‌కు సైతం మామిడి పల్ప్ తయారీకి అవసరమైన మామిడి దిగుబడిని కొనుగోలుకు ప్రభుత్వం అనుమతి జారీ చేసింది. అయితే శ్రీని ఫుడ్ పార్క్‌లో గత ఏడాది తయారు చేసిన మామిడి పల్ప్ నిల్వలు అలాగే వుండటంతో ఇప్పటి వరకు ఈ ఫ్యాక్టరీ నందు పల్ప్ తయారీకి యాజమాన్యం ముందుకు రాలేదు. దీంతో మిగిలిన ఏకైన పల్ప్ ఫ్యాక్టరీ నలగాంపల్లి వద్ద వున్న సన్ గోల్డ్ ఫ్యాక్టరీ కావడంతో రైతులందరు తమ కాయలను ఈ ఫ్యాక్టరీకి తరలించడానికి పూనుకున్నారు. తమ సామర్థ్యంకు మించి మామిడి కాయలు చేయడం కష్టసాధ్యంగా వుందని ఫ్యాక్టరీ యాజమాన్యం రైతులకు వివరించినప్పటికీ మండలంలో ఒకే ఫ్యాక్టరీ వుండటంతో మామిడి దిగుబడిని రైతులందరు ఈ ఫ్యాక్టరీకి తరలించడానికి పూనుకున్నారు. గత రెండు రోజులుగా ఫ్యాక్టరీ ఆవరణలో రోడ్డుకు ఇరువైపులా మామిడి కాయల లోడ్లతో ట్రాక్టర్లు నిలిచిపోవడం జరిగింది. ఫ్యాక్టరీ యాజమాన్యం పర్మిట్ల అనుమతులు ఇవ్వకపోవడంతో రైతులు పడిగాపులు పడుతున్నారు. దీంతో సోమవారం ఉదయం ఫ్యాక్టరీ సమీపంలోని చైన్నై-బెంగళూరు జాతీయ రహదారిపై మామిడి రైతులు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. కొద్ది సేపటికే రహదారిపై ఇరువైపులా వాహనాల రాకపోకలు నిలిచిపోవడంతో ట్రాఫిక్ స్తంభించింది. ఈ విషయం తెలిసిన వెంటనే తహసిల్దారు రాజేంద్రప్రసాద్, సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కత్తి శ్రీనివాసులు ఫ్యాక్టరీ వద్దకు చేరుకుని రైతులకు నచ్చజెప్పడానికి ప్రయత్నించారు. రైతులు ససేమిరా ఒప్పుకోక తమ మామిడి కాయలకు ప్రభుత్వం నిర్ధేశించిన పర్మిట్ల అనుమతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పోలీసు, రెవెన్యూ అధికారులు ఫ్యాక్టరీ యాజమాన్యంతో పలు దఫాలు చర్చించి ఈ వారంలోపు రైతులందరికీ రోజువారీగా పర్మిట్లు జారీ చేశారు. చివరికి శాంతించిన రైతులు ధర్నాను విరమించారు. అనంతరం రహదారిపై ట్రాఫిక్‌ను పోలీసులు క్రమబద్ధం చేశారు.

# బాధ్యతగా ప్రతి సమస్యకు పరిష్కారం

### - ఇన్‌ఛార్జీ కలెక్టర్ జి.విద్యాధరి



చిత్తూరు, జూన్ 16 ప్రభాతవార్త: ప్రజల నుండి సమస్యలపై అందిన ప్రతి అర్జీని బాధ్యతగా పరిశీలించి పరిష్కరించాలని జిల్లా ఇన్‌ఛార్జీ కలెక్టర్ జి.విద్యాధరి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని నూతన సమావేశభవనంలో సోమవారం ఇన్‌ఛార్జీ కలెక్టర్ జి.విద్యాధరి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరై ప్రజల నుండి సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌కుమార్, చిత్తూరు అర్డీఓ శ్రీనివాసులు, డిప్యుటీ కలెక్టర్ అనుపమలు పాల్గొని ప్రజల నుండి సమస్యలపై అర్జీలు తీసుకున్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరించాలన్నారు. ప్రతి అర్జీని ఆడిటింగ్ చేయడం జరుగుతుందని, ప్రజల నుండి సమస్యలపై అందిన ప్రతి అర్జీలు త్వరితంగా పరిష్కరించడానికి చర్యలు చేపట్టాలన్నారు.

### గ్రీవెన్స్‌డేకు 254 సమస్యలు

ప్రజా సమస్యలను పరిష్కరించడానికి సోమవారం కలెక్టరేట్‌లోని నూతన సమావేశభవనంలో జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంకు ఈ వారం జిల్లా నలుమూలల ప్రజల నుండి సమస్యలపై 254 అర్జీలు అందాయి. ప్రజల నుండి సమస్యలపై అందిన అర్జీలను పరిశీలించిన ఇన్‌ఛార్జీ కలెక్టర్ జి.విద్యాధరి సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# ఇలా వచ్చి...అలా మళ్లీ తిరిగి..

### ఇదీ సత్యవేడు తిరుమల ఎక్స్‌ప్రెస్ సర్వీసుల తీరు!!!



సత్యవేడు, జూన్ 16 ప్రభాతవార్త: సత్యవేడు నియోజకవర్గం సత్యవేడు డిపోకుచెందిన తిరుమల ఎక్స్‌ప్రెస్ సర్వీసులు గంగ జాతర నేపథ్యంలో ఇలా వచ్చి...అలా మళ్లీ తిరుపతికి తరలించేశారు. డిపోకు మంచి కలెక్షన్ ఇచ్చే ఏడు తిరుమల ఎక్స్‌ప్రెస్ సర్వీసులను వివిధ కారణాలు చూపుతూ తిరుపతి నుంచి తిరుమలకు తిప్పుతున్న విషయం తెలిసిందే. మంచి కలెక్షన్ ఇచ్చే ఈ సర్వీసులను యథావిధిగా సత్యవేడు నుంచే నడపాలని ఇటీవల సత్యవేడు డిపోను సందర్శించిన ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమల రావుకు ప్రజాప్రతినిధులు, ఆర్టీసీ సంస్థకు చెందిన వివిధ సంఘాల నేతలు కోరడం జరిగింది. అదే సందర్భంలో తిరుమల సర్వీసు లేక సత్యవేడు, ఊత్తుకోట, నాగలాపురం, పిచ్చాటూరు, నింద్ర,నారాయణవనం, పుత్తూరు తదితర మార్గాల వెంకటేశ్వర స్వామి భక్తులు కొండకు వెళ్లాలంటే పడే అవస్థలపై సామాజిక మాధ్యమాల్లో కథనాలు వచ్చాయి. స్పందించిన అధికారులు సరిగ్గా వారం రోజులు ఈ ఏడు తిరుమల సర్వీసులను సత్యవేడు నుంచి ఆపరేట్ చేశారు. అయితే ముగిసింది. మళ్లీ ఆ సర్వీసులను తిరుపతి నుంచి తిరుమలకు తిప్పుతున్నారు. ఇదేందండి అన్యాయమని ఆర్టీసీ అధికారులు అడిగితే ఇక్కడ గట్టిగా ప్రశ్నించే ప్రజాప్రతినిధుల్లేకే ఇబ్బందులు అనే విధంగా కొందరు నుంచి సమాధానం వస్తున్నాయి. డిపోకు మంచి కలెక్షన్ తెచ్చే సర్వీసులను నష్టాల బాటలో నడపడం కొంత అనుమానాలకు భావిస్తున్నాయి. దశలవారీగా సర్వీసులను పెంచాల్సింది పోయి కుదించడం, ఇష్టానుసారంగా నడపడం డిపోను కుదించే ప్రక్రియకు శ్రీకారం చుట్టారని అనుమానాలు ప్రయాణికులు తీవ్రంగా ఉంది. ఇక డిపో మేనేజర్ విషయానికొస్తే కారులో దిగడం, ఎక్కడం తప్ప సర్వీసులను సమయపాలనలో తిప్పడం అదనపుసర్వీసులు ఏర్పాటు చేయలేకపోతున్నారు. ఇక ప్రజా పరిధిలో ఇచ్చే వినతులు ఇక్కడ బుట్టదాఖలవుతూన్నయని ఆరోపణలు కోకొల్లలు.. ఇప్పటికే సత్యవేడులో సుమారు 20 ఏళ్లకు పైగా ఉన్న ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌ను గుట్టు చప్పుడు కాకుండా నాగలాపురం తరలించేశారు. ఇక సత్యవేడులోనే రెవెన్యూ డివిజన్ కార్యాలయం ఏర్పాటుకు అన్ని అవకాశాలు ఉన్నప్పటికి నియోజకవర్గంలోని ఏడు మండలాలను శ్రీకాళహస్తి కొన్ని, సూళ్లూరుపేటకు కొన్ని, తిరుపతికి కొన్ని లెక్క చేసి సమస్యల పరిష్కారం కొరకు రైతులు, ఇతరులు పడే అవస్థలు వర్ణనాతీతం. ఈ విషయంలో కూడా స్థానిక ప్రజాప్రతినిధులు పాత్ర ప్రజా అభీష్టం మేరకు స్పందించకపోవడంతో మండలాలను చీల్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది అనే వాదన నియోజకవర్గ వాసుల్లో ఉంది.

# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి సంపూర్ణసహకారం

### -శ్రీవారిసేవలో కేంద్రమంత్రి పీయూష్‌గోయల్





తిరుమల, జూన్ 16ప్రభాతవార్తప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు సిఎం చంద్రబాబునాయుడు వినూ త్న ఆలోచనతో పనిచేస్తున్నారని, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని కేంద్ర మంత్రి పీయూష్‌గోయల్ స్పష్టం చేశారు. రాష్ట్రమంత్రులు అనగాని సత్యప్రసాద్, టిజి భరత్‌తో కలసి సోమవారం ఉదయం విఐపి బ్రేక్‌లో శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. తిరుమల ఆలయంలో భక్తులకు దర్శన సౌకర్యం బావుందని, మంచి సౌకర్యాలు కల్పించారని ఈ సందర్భంగా అదనపు ఈఓ వెంకయ్యచౌదరిని కేంద్రమంత్రి గోయాల్ ప్రత్యేకంగా అబినందించారు.

# ఆటోల దొంగలను పట్టుకున్న పోలీసులు

**- రూ.10.50 లక్షల విలువైన 3 ఆటోలు స్వాధీనం**
**- ఇద్దరు నిందితులు అరెస్టు**





చిత్తూరు, జూన్ 16 ప్రభాతవార్త: చిత్తూరు నగర పరిధిలో ఆటోలు దొంగతనం చేసి తిరుపతి తదిదర ప్రాంతాల్లో విక్రయిస్తున్న ఇద్దరు దొంగలను చిత్తూరు వన్‌టౌన్ ఇన్స్‌పెక్టర్ మహేశ్వర్ ఆధ్వర్యంలో వన్‌టౌన్ పోలీసులు సోమవారం పట్టుకున్నారు. చిత్తూరు వన్‌టౌన్ ఇన్స్‌పెక్టర్ మహేశ్వర్ ఆటోల దొంగలను అరెస్టు చేసి వారి నుండి స్వాధీనం చేసుకున్న ఆటోలు ప్రదర్శించి వివరాలను విలేకరులకు వెల్లడించారు. తిరుపతి జీవకోన అరుణోదయనగర్‌కు చెందిన కొండల ఆదినారాయణ(38), జీవకోన రాజీవ్‌నగర్ కాలనీకి చెందిన చిన్నంగారి షణ్ముగం(47)లు చిత్తూరు నగరంలో ఆటోలు దొంగలించి తిరుపతిలో విక్రయించి డబ్బులు సంపాదించేవారన్నారు. ఈ క్రమంలో చిత్తూరు నగర పరిధిలో కట్టమంచి, కొంగారెడ్డిపల్లి, మురకంబట్టు ప్రాంతాల్లో నాలుగు ఆటోలు దొంగతనంకు గురైనట్లు ఆటోల యాజమానులు ఫిర్యాదు అందడంతో ఈ ఫిర్యాదు మేరకు వన్‌టౌన్, టుటౌన్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారన్నారు. పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి సిసి కెమెరాలతో ఆటోల దొంగలను పట్టుకోవడం జరిగిందన్నారు. వీరు చిత్తూరు నగర పరిధిలో బీగాలు వేయలేని ఆటోలను గుర్తించి వాటిని స్టార్ట్ చేసి తీసుకెళ్ళిపోయేవారన్నారు. ఇక్కడి నుండి తిరుపతికి తీసుకెళ్ళి ఈ ఆటోలకు నెంబర్ ప్లేట్లు మార్చి అక్కడే బాడుగకు ఇచ్చి డ్రైవర్ల నుండి లీజు వసూలు చేసుకునేవారన్నారు. ఆటో దొంగలు చిత్తూరు నగరంలో వున్నట్లు వన్‌టౌన్ ఇన్స్‌పెక్టర్ మహేశ్వర్‌కు పక్కా సమాచారం అందడంతో వన్‌టౌన్ ఎస్ఐ శ్రీనివాసులు, వన్‌టౌన్, టుటౌన్ సిబ్బందితో కలిసి కట్టమంచి వద్ద కొండల ఆదినారాయణను అదుపులోకి తీసుకొని విచారిస్తే అతను చిన్నంగారి షణ్ముగం పేరు చెప్పడంతో మరొక పోలీసు బృందంను తిరుపతికి పంపి అతనిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. వీరిద్దరి నుండి మూడు ఆటోలు, ఒక ఆటో విడి పరికరాలు స్వాధీనం చేసుకున్నామని వీటి విలువ 10.50 లక్షల రూపాయలు వుంటుందని ఇన్స్‌పెక్టర్ మహేశ్వర్ వెల్లడించారు. ఆపై ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు.

# తండ్రి మరణానికి కారకుడైన తనయునికి రిమాండ్



చౌడేపల్లి, జూన్ 16 ప్రభాతవార్త తండ్రి మరణానికి కారకుడైన తనయుడిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ నాగేశ్వరరావు తెలిపారు. ఆయన కథనం మేరకు... మండలంలోని ఎ.కొత్తకోట పంచాయతీ అంకుతోటపల్లికి చెందిన చినపరెడ్డిపై మార్చి 30న అతని కుమారుడు మనోహర్‌రెడ్డి, కోడలు సరస్వతమ్మలు దాడి చేసి తీవ్రంగా గాయపరచారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసారు. అప్పటి నుంచి అసుపత్రిలో వున్న చినపరెడ్డి ఏప్రిల్ 9న ఇంటికి వచ్చాడు. తీవ్ర మనోవేదనకు గురైన ఆయన ఏప్రిల్ 21న మరణించాడు. ఆ కేసులో పరారీలో వున్న మనోహర్‌రెడ్డిని అదుపులోకి తీసుకొని పుంగనూరు న్యాయస్థానంలో హాజరు పరచగా జడ్జి రిమాండ్‌కు ఆదేశించినట్లు ఎస్ఐ తెలిపారు.

# ఎటిఎంలు అందుబాటులో లేదు: నగదురహిత పాలన మిథ్య!!

శ్రీకాళహస్తి, జూన్ 16 ప్రభాతవార్త లీడ్(శ్రీకాళహస్తిలోని వాయులింగేశ్వరుని దర్శనానికి వస్తున్న భక్తులకు బ్యాంకు ఎటిఎంలు అందుబాటులో లేదు. ఉన్నా అందులో నగదు ఉండదు. ఇక ఏడాది క్రితం ఆలయ ఇఓ బాధ్యతలు స్వీకరించినపుడు, ఎంఎల్ఏ కలసి ఆలయంలో ఇక మీదట నగదురహిత కార్యక్రమాలకే ప్రాధాన్యత అని ప్రకటించారు.కానీ ఏడాది దాటినా అమలుకు నోచుకోలేదు.ఎటిఎం కార్డులతో వచ్చిన భక్తులకు కాసుల్లేక తల్లడిల్లుతున్నారు.కమిషన్లు ఇస్తామన్నా నగదు లభించక వారి అభ్యర్థన వర్ణనాతీతంగా మారింది.)

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నేటికి క్యాష్ అండ్ క్యారీ సిస్టం అమలు జరుగుతుంది. దాంతో ఎటిఎంలపై ఆధారపడి వచ్చే భక్తుల తిప్పలు వర్ణనాతీతంగా మారాయి. పూజా టిక్కెట్లు కౌంటర్ వద్దకు వెళ్లి ఫోన్‌పే,పేటిఎం అంటూ భక్తులు చెబుతుంటే అలాంటి సదుపాయం లేదు. నగదు మాత్రమే చెల్లించాలని సూచించటంతో భక్తులకు మెచ్చెమటలు పడుతుంది.శ్రీకాళహస్తీశ్వరాలయ ఇఓగా

### శివయ్య దర్శనానికి వచ్చిన భక్తుల పాట్లు వర్ణనాతీతం

డి.బాపిరెడ్డి శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి శివరాత్రి సమీక్షా సమావేశంలో రాబోవు రెండుమూడు నెలల్లో ఎక్కడా నగదు ఆధారిత పాలన ఉండదని ఇక మీదట అంతా 'నగదురహిత' పాలనే అంటూ ప్రకటించారు. దాంతో భక్తులు సంబర పడ్డారు.అయితే ఆ నిర్ణయం అమలు జరగలేదు. దాంతో ఇక్కడకు ఎటిఎం కార్డులతో వచ్చిన భక్తులు నగదు కోసం తల్లడిల్లుతున్నారు.పాకెట్‌లో ఉన్న పర్సులో ఉన్న సొమ్ముతో పూజా టిక్కెట్లు, దర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసి పూజలు జరిపించుకొని బయటకు వచ్చిన భక్తులు నగదు కోసం పరుగులు తీస్తున్నారు.ఆలయం నుంచి బయటకు వచ్చిన వెంటనే సన్నిధివీధిలో కానీ తేరువీధిలో కానీ ఎటిఎంల పనితీరు అగమ్యగోచరం ఒకటి రెండు ఉన్నా అందులో నగదు ఉండదు. కార్డులు పెడితే పని చేయవు.దాంతో ఎక్కడ ఎవరు నగదు ఇస్తారా? అంటూ దుకాణాల వద్ద అభ్యర్థిసూ కనబడుతున్నారు. కమిషనర్ ఇచ్చినా నగదు లభించని దుస్థితి చోటు చేసుకుంది.

దేవస్థానం నగదు రహితానికి అవకాశం ఇస్తే ...

శ్రీకాళహస్తీశ్వరాలయాధికారులు చొరవ చూపి నగదు రహిత విధానానికి శ్రీకారం చుడితే భక్తులకు ఇబ్బందులుండవు. ముఖ్యంగా తమిళనాడు,కర్నాటక,కేరళ, మహారాష్ట్ర ఉత్తరభారత దేశం నుంచి వచ్చిన వారికి భాష సమస్య ఎదురౌతుంది. వారు చెప్పె భాష ఇక్కడి వ్యాపారులకు అర్థం కాదు. వ్యాపారులు చెప్పె భాష దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారికి అర్థం కాకుండా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్రమంతా సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు వెళుతుంటే దేవస్థానంలో మాత్రం ఎందుకు అమలు జరగటం లేదనేది డాలర్ ప్రశ్నగా మారింది.పరిపాలనలో ముందడుగు వేయాలని పదే పదే స్థానిక శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి అధికారులకు ఆదేశిస్తున్నారు. అయితే ఆయన ఆలోచనలకు తగ్గట్లు అధికారులు పరుగులు తీయలేకపోతున్నారు. దాంతో కొన్ని నిర్ణయాలు ప్రకటనలకే పరిమితమౌతున్నాయి.



## శిశు మరణాలు లేని సమాజ ఆవిష్కరణ
### - ఇన్‌ఛార్జ్ కలెక్టర్ జి.విద్యాధరి



చిత్తూరు, జూన్ 16 ప్రభాతవార్త: శిశు మరణాలు లేని సమాజ ఆవిష్కరణకు ప్రతి ఒక్కరు నడుంబిగించాలని ఇన్‌ఛార్జ్ కలెక్టర్ జి.విద్యాధరి పిలుపునిచ్చారు. కలెక్టరేట్‌లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో సోమవారం ఇన్‌ఛార్జ్ కలెక్టర్ జి.విద్యాధరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నిర్వహిస్తున్న స్టాప్ డయేరియల్ క్యాంపెయిన్ ప్రోగ్రాం గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ 0-5 సంవత్సరాల్లోపు వున్న పిల్లలు అందరినీ ఎఎన్‌ఎంలు, ఆశాలు, అంగన్‌వాడీ కార్యకర్తలు ఇంటింటి సర్వే నిర్వహించి పిల్లల జాబితా సిద్ధం చేసి తల్లిదండ్రులందరికీ జులై 31వ తేదీ వరకు ఈ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించాలన్నారు. అలాగే పిల్లందరికీ రోటా వాక్సినేషన్ తప్పకుండా వేయించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. పిహెచ్‌సిలు, హెల్త్ వెల్నెస్ సెంటర్లు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఓఆర్‌ఎస్ కార్నర్‌ను తప్పకుండా ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధారాణి, నోడల్ అధికారి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ హనుమంతరావులు పాల్గొన్నారు.

## బిసీ ఆత్మగౌరవ భరోసా జయప్రదం

బంగారుపాళ్యం, జూన్ 16 ప్రభాతవార్త: ఈ నెల 22వ తేదీ తిరుపతి నగరంలో చేపట్టనున్న బిసీ ఆత్మగౌరవ భరోసా సభను జయప్రదం చేయాలని డాక్టర్ బిఆర్ అంబేద్కర్, పూలే ఫౌండేషన్ అధ్యక్షులు, మాజీ మంత్రి డాక్టర్ పరసారత్నం పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం స్థాయిన బిసీ సంక్షేమ సంఘ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దళిత వర్గానికి చెందిన వ్యక్తి అయినప్పటికీ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో సేవ చేశారన్నారు. ఇందులో భాగంగానే ఈ నెల 22వ తేదీ బిసీల ఆత్మగౌరవ భరోసా సమావేశంను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశానికి మండల పరిధిలోని బిసీలు, ఎస్సీ, ఎస్టీలు, మైనార్టీలు అందరు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ బిసీ సంక్షేమ సంఘ నాయకులు ఆల్మన్ రాజు, తిరుపతి జిల్లా అధ్యక్షుడు కల్లూరి నాగరాజు గౌడు, చిత్తూరు జిల్లా అధ్యక్షుడు బుస్సా నాగరాజు గౌడు, రాష్ట్ర జానపద కళాకారుల సంఘ అధ్యక్షుడు యాదగిరి, బిసీ నాయకులు రఘునాధయ్య, నీరజాక్షులుగౌడు, మురళీగౌడు తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యవసాయ అధికారిగా సంగీత



గుడిపాల, జూన్ 16 ప్రభాతవార్త: మండల వ్యవసాయ అధికారిగా సంగీత సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన బదిలీల్లో గుడిపాల మండల ఎఓగా విధులు నిర్వహిస్తున్న మాధవి బదిలీ కావడంతో చిత్తూరు వ్యవసాయ శాఖ జెడి కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సంగీత మండల ఎఓగా బదిలీపై నియమితులయ్యారు. ఈ సంద్భంగా ఎఓ సంగీత మాట్లాడుతూ మండల రైతులకు అందుబాటులో వుండి అర్హులైన ప్రతి ఒక్క రైతుకు సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు పంట సాగులో అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తామని పేర్కొన్నారు.

## అవకాశాల సద్వినియోగంతో విద్యలో రాణించాలి : ప్రదీప్‌రాజు



చౌడేపల్లి, జూన్ 16 ప్రభాతవార్త అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలని విద్యా ప్రదాత సాగిరాజు ప్రదీప్‌రాజు అన్నారు. టిడిపి సీనియర్ నాయకుడు మాదిరాజు లక్ష్మణరాజు(పతిరాజు)సహకారం, శెట్టిపేట, పందిళ్ళపల్లి యువజనుల ఆధ్వర్యంలో శెట్టిపేట, మేకలచిన్నేపల్లి, చుక్కావారిపల్లి, పందిళ్ళపల్లి ప్రాథమిక పాఠశాలలు, ఉన్నత పాఠశాల విద్యార్థులకు రూ. 2లక్షల విలువ చేయు విద్యావుపయోగకర వస్తువులను పంపిణీ చేసారు. మేకలచిన్నేపల్లి అంగన్‌వాడీ కేంద్రానికి స్మార్ట్‌టీవి, శెట్టిపేట పాఠశాలలో విద్యార్థులకు కూర్చునేందుకు మ్యాట్‌లనందించారు. గత 3యేళ్ళుగా క్రమం తప్పకుండా విద్యార్థులకు రాతపుస్తుకాలతోపాటు స్టడీ మెటీరియల్, తదితర విద్యావుపయోగకర వస్తువులందిస్తున్న దాతలకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. వెంకట్రమణ, సుధాకర్, ప్రవీణ్‌కుమార్, రాఘవేంద్రరాజు, కుమార్, సుబ్రమణ్యం, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, స్థానికులు పాల్గొన్నారు.

## యోగాతోడుంటే ఆరోగ్యం మనవెంటే
### - కెపిఎస్ ఛైర్‌పర్సన్ శాంత నాగరాజ్



కుప్పం, జూన్ 16 ప్రభాతవార్త మనిషి జీవితంలో యోగా తోడుంటే చక్కటి ఆరోగ్యం మనవెంటే ఉంటుందని కుప్పం పబ్లిక్ స్కూల్ ఛైర్‌పర్సన్ ఎన్.శాంత నాగరాజ్ పేర్కొన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాల్లో భాగంగా సోమవారం కుప్పం పబ్లిక్ స్కూల్, కుప్పం జూనియర్ కాలేజ్‌లలో రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు యోగాంధ్ర కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగాతో ఆత్మవిశ్వాసం, మేథాశక్తి పెంపొందించుకోవడంతో పాటు ఒత్తిళ్లను ఎదుర్కొనే మానసిక ధైర్యం లభిస్తుందన్నారు. అనంతరం చిన్నారులు వివిధ ఆసనాలు వేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం దమయంతి, ప్రిన్సిపాల్ సుప్రియ, నేతలు సత్యేంద్రశేఖర్, సుబ్రమణ్యం, వేలు, రవి, ఇర్ఫాన్, నబీ, ఆర్వో ఆసిఫ్, మోహన్‌కుమార్, సుష్మ, కల్పన పాల్గొన్నారు.

## అప్పు చెల్లించాలని మహిళను కట్టివేశారు

కుప్పం, జూన్ 16 ప్రభాతవార్త భర్త చేసిన అప్పు తిరిగి చెల్లించాలని అతని భార్యను కట్టేసి నిర్బంధించిన వైనం సోమవారం మున్సిపల్ పరిధి నారాయణపురంలో చోటు చేసుకుంది. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన మేరకు వివరాలిలా.. గ్రామంలో తిమ్మరాయప్ప, శిరీష అనే భార్య భర్తలు తమ పిల్లలతో ఉండేవారు. కాగా తిమ్మరాయప్ప గ్రామంలో ముని కన్నప్పతో పాటు మరికొందరి వద్ద అప్పులు చేశాడు. అయితే జీవనోపాధినిమిత్తం వీరు బయటి ప్రాంతానికి వెళ్లారు. సోమవారం శిరీష తమ కుమారుడి టిసి కోసం రాగా అప్పు ఇచ్చిన మునికన్నప్ప కుటుంబీకులు ఆమెను కట్టేసి దాడికి యత్నించారు. గ్రామస్తులు ఈవిషయంగా పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు హుటాహుటిన గ్రామానికి చేరుకుని మహిళను విడిపించి కుప్పం ఏరియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సిఎం చంద్రబాబుచిత్రపటంకు పాలాభిషేకం



వి.కోట, జూన్ 16 ప్రభాతవార్త మండలంలోని పెద్దభరిణేపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు సిఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. తల్లికి వందనం పథకం అమలు చేయడంతో పాటు విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నగదు జమ కావడంతో ఆనందంతో పిల్లల తల్లులు ఈ కార్యక్రమం చేపట్టారు. మండల టిడిపి అధ్యక్షుడు ఎంఎం రంగనాథ్ మాట్లాడుతూ హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్న ఘనత సిఎం చంద్రబాబుదేనన్నారు. తల్లికివందనం పథకంలో ప్రతి విద్యార్థికి 13వేల జమ చేశారన్నారు. ఆగస్టు నెలలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నేతలు రాంబాబు, ధీరజ్, విశ్వనాథరెడ్డి, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి 'సూర్యఘర్ యోజన' సద్వినియోగం చేసుకోండి: ఎమ్మెల్యే



చిత్తూరురూరల్, జూన్ 16 ప్రభాతవార్త: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు ప్రధానమంత్రి సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ పిలుపునిచ్చారు. సోమవారం లక్ష్మీనగర్ కాలనీలోని ఎమ్మెల్యే కార్యాలయం ప్రజాదర్బార్‌లో ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సొంత గృహాలపై సోలార్ ప్యానల్‌ను ఏర్పాటు చేసుకోవడం ద్వారా విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించుకోవడంతో పాటు ప్రభుత్వానికి విద్యుత్‌ను అందించి లాభాలు పొందవచ్చునని పేర్కొంటూ సూర్యఘర్ యోజన పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ట్రాన్స్‌కో ఏడిఈ ఆనంద్,ఏడి సుబ్రమణ్య ప్రసాద్‌లు అవగాహన కార్యక్రమం కల్పించి ప్రజల సందేహాలను నివృత్తి చేసారు. ఈ కార్యక్రమంలో మేయర్ అముద, మాజీ ఎమ్మెల్సీ బిఎన్ రాజసింహులు, కార్పొరేటర్ అశోక్, భాజపా ప్రధాన కార్యదర్శి అట్లూరిశ్రీనివాసులు, స్థానిక నాయకులు, డివిజన్ ఇన్‌ఛార్జ్‌లు పాల్గొన్నారు.

## భక్తుల సౌకర్యాల కల్పనలో రాజీ పడద్దు : కమీషనర్



బోయకొండ(చౌడేపల్లి), జూన్ 16 ప్రభాతవార్త భక్తుల సౌకర్యాల కల్పనలో రాజీ పడద్దని రాష్ట్ర దేవాదాయధర్మాదాయశాఖ కమీషనర్ రామచంద్ర మోహన్ అన్నారు. సోమవారం శక్తిక్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయాన్ని సందర్శించి, పలు చోట్ల తనిఖీలు చేసారు. ఆయన్ను ఇఓ, ఉపకమీషనర్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనాంతరం ఆయన అధికారులనుద్దేశించి మాట్లాడారు. రాష్ట్రంలో 22 ప్రధాన ఆలయాల్లో తనిఖీలో భాగంగా శక్తిక్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయానికి వచ్చినట్లు వివరించారు. సామాన్య భక్తులకు ప్రాముఖ్యత ఇవ్వాలన్నారు. అమ్మవారి ప్రసాదాల్లో ముఖ్యమైన లడ్డూ ప్రసాదాన్ని నాణ్యతగా, మరింత రుచిగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. దుకాణాల మధ్య భక్తులు తిరుగాడే విధంగా ఉండాలన్నారు. కొండపైన కింద మరుగుదొడ్లను విరివిగా నిర్మించాలన్నారు. ముఖ్యంగా స్నానపు గదులు ఏర్పాటు చేయాలన్నారు. కూలైన్లను మరింతగా విస్తరింప చేయాలన్నారు. యాత్రీకులు తిరుగాడే ప్రాంతాల్లో పారిశుద్ధ్యాన్ని పాటించాలన్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల పట్ల సేవాభావంతో ఉండాలన్నారు. వాహన పార్కింగ్ వద్ద పలు పనులను చేపట్టాలని ఆదేశించారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించారు. తేదేపా మండలాధ్యక్షుడు గువ్వల రమేష్‌రెడ్డి, బోయకొండ సుబ్బు, పంజానిపల్లి బాబురెడ్డి, రెడ్డెప్ప, సోము, ఆలయ అర్చక, అధికార, సిబ్బంది పాల్గొన్నారు.

## బిజేపి నాయకత్వంలో దేశంలో సుస్థిర పాలన అందుతుంది
### బిజేపి మండల అధ్యక్షుడు ప్రసాద్



పూతలపట్టు, జూన్ 16, ప్రభాతవార్త పూతలపట్టు నియోజవర్గంలో బిజెపి నాయకత్వంలో దేశంలోసుస్థిర పాలన అందుతుందని బిజెపి మండల అధ్యక్షుడు ప్రసాద్ తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ 11 ఏళ్ళ సుపరిపాలన ప్రజల్లోకి తీసుకెళ్లేలా సోమవారం పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలన కాలంలో దేశ ప్రగతి పదంలోపాయనిస్తుందన్నారు. 11 ఏళ్ల పాలనపై జూలై 9 వరకు వివిధ కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎం ప్రసాద్, ప్రధాన కార్యదర్శి లావణ్య, ఉపాధ్యక్షులు సుశీల్ కుమార్, బాలకృష్ణ, సీనియర్ నాయకులు సోమశేఖర్ చౌదరి, భాస్కర్, త్యాగరాజ్ లు పాల్గొన్నారు.

## సదుం తహసీల్దారుగా ప్రమీల నియామకం



సదుం, జూన్ 16, ప్రభాతవార్త సదుం మండలం తహసీల్దార్‌గా ప్రమీల సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఆమె కడప కలెక్టరేట్ నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. గత నెలలో ఇన్చార్జి తహసీల్దార్‌గా చేరిన జయప్రకాష్‌ను చిత్తూరు రూరల్‌కు బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఆమెను మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కలిసి సన్మానించారు. అదే విధంగా తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఆమెను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీనివాసులు రెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, భువన్ కుమార్, మారుతీశ్వర్ రెడ్డి, మున్రెడ్డి, శరన్న గారి పవన్, తదితరులు పాల్గొన్నారు.

## ఈ కేవైసీ అవసరం లేదు

సదుం, జూన్ 16, ప్రభాతవార్త రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ కార్యక్రమానికి గాను రైతులను ఈ కేవైసీ చేసుకోమని తెలిపింది. అయితే గతంలో పీఎం కిసాన్ కోసం ఈ కేవైసీ చేసుకున్న వారు ఇప్పుడు అన్నదాత సుఖీభవ కోసం ఈ కేవైసీ చేసుకోవాల్సిన పనిలేదని వ్యవసాయ అధికారి మాధవి తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చినట్లు ఆమె తెలిపారు. కొత్తగా పాస్ పుస్తకాలు తీసుకున్న రైతులు గతంలో పీఎం కిసాన్ కోసం దరఖాస్తు చేయని వారు ఇప్పుడు అన్నదాత సుఖీభవ కోసం ఈ కేవైసీ తప్పకుండా చేసుకోవాలని చెప్పారు.

## తహశీల్దార్ పార్వతికి ఘన సన్మానం

చౌడేపల్లి, జూన్ 16 ప్రభాతవార్త తహశీల్దార్‌గా నూతనంగా నియమితులై బాధ్యతలు చేపట్టిన పార్వతిని తేదేపా మండలాధ్యక్షుడు గువ్వల రమేష్‌రెడ్డి(చిట్టి) ఘనంగా సన్మానించారు. మండలంలో నెలకొని వున్న రెవిన్యూ సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆమెను గువ్వల కోరారు. తేదేపా నాయకులు ఆవుల రామచంద్రయ్య, పూల చంద్రమౌళి, వేలూరి సుబ్రమణ్యం, బోయకొండ సుబ్బు, రమణ, ఘనీ, కుమార్‌రెడ్డి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాలానుగుణ వ్యాధులపట్ల అప్రమత్తంగా వుండాలి

చౌడేపల్లి, జూన్ 16 ప్రభాతవార్త కాలానుగుణ వ్యాధలపట్ల అప్రమత్తంగా వుండాలని వైద్యాధికారి పవన్‌కుమార్ అన్నారు. అతిసార నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈనెల 16నుంచి 31వరకు అతిసార నిర్మూలనా కార్యక్రమాలు జరగుతాయన్నారు. దోమలు, ఈగలు వల్ల వచ్చే వ్యాధులు నివారణా పద్ధతులపై అవగాహన కల్పించారు. సూపర్‌వైజర్లు బాహుద్దీన్, జమున, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్
చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## కారు ఢీకొని వ్యక్తికి గాయాలు

తవణంపల్లి, జూన్ 16 ప్రభాతవార్త: వెనుక వైపు నుండి ద్విచక్రవాహనంను కారు ఢీకొట్టడంతో ద్విచక్రవాహనం నడుపుతున్న వ్యక్తికి గాయమైన సంఘటన చిత్తూరు-అరగొండ రోడ్డు సత్తారుబావి వద్ద సోమవారం జరిగింది. కాణిపాకం పట్నం గ్రామానికి చెందిన భక్తవత్సలం అనే వ్యక్తి చిత్తూరు నుండి ద్విచక్రవాహనంలో ఇంటికి వస్తుండగా వెనుకవైపు నుండి కారు వేగంగా వచ్చి ద్విచక్ర వాహనంను ఢీకొంది. దీంతో భక్తవత్సలంకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఇతనిని 108 అంబులెన్స్ ద్వారా చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు.

## ఐరాల తహసిల్దారుగా లోకేశ్వరీ బాధ్యతలు స్వీకరణ



ఐరాల, జూన్ 16 ప్రభాతవార్త: ఐరాల మండల తహసిల్దారుగా లోకేశ్వరీ సోమవారం తహసిల్దారు కార్యాలయంలోని తన ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఐరాల మండలానికి రెగ్యులర్ తహసిల్దారు లేకపోవడంతో స్థానిక డిప్యూటీ తహషిల్దారు మహేష్‌కుమార్ ఇన్‌ఛార్జ్ తహసిల్దారుగా గత కొంతకాలంగా కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో చిత్తూరు రూరల్ తహసిల్దారు లోకేశ్వరీని ఐరాల తహసిల్దారుగా నియమించడంతో ఆమె సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దారు మహేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యవసాయ అధికారిగా దీప



యాదమరి, జూన్ 16 ప్రభాతవార్త: మండల వ్యవసాయ అధికారిగా సోమవారం దీప బాధ్యతలు స్వీకరించారు. ఇది వరకు మండల వ్యవసాయ అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్న చరిత జిల్లా వ్యవసాయ శాఖ జెడి కార్యాలయంకు బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో పుంగనూరులో వ్యవసాయ అధికారిగా విధులు నిర్వహిస్తున్న దీప యాదమరి ఎఓగా బదిలీ అయ్యారు. ఈ మేరకు సోమవారం ఆమె తన కార్యాలయంలోని తన ఛాంబర్‌లో ఎఓగా బాధ్యతలు స్వీకరించారు.

## మరో తప్పుడు కేసు కొట్టివేత



సామాజిక కార్యకర్త గురుప్రసాద్.

పాలసముద్రం, జూన్ 16 ప్రభాతవార్త: పాలసముద్రం మండలంలో సోషల్ మీడియాలో పోస్టింగ్‌లు పెట్టిన సామాజిక కార్యకర్త గురుప్రసాద్‌పై కేసును సోమవారం కోర్టు కొట్టివేసింది. 2023 సంవత్సరంలో పాలసముద్రం ఎంపిపి శ్యామల సోషల్ మీడియాలో పోస్టింగ్స్‌పై సామాజిక కార్యకర్తల గురుప్రసాద్‌పై అప్పటి సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. రాజకీయ కక్షలతో పెట్టిన ఈ కేసుకు సంబంధించి తగిన ఆధారాలు లేదని భావించిన చిత్తూరు ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి సోమవారం ఈ కేసును కొట్టివేశారు.

## ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ధర్నా



పుంగనూరు రూరల్, జూన్ 16, ప్రభాతవార్త మున్సిపాలిటీలో ఔట్సోర్సింగ్ ఇంజనీరింగ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు ధర్నా చేపట్టారు. సోమవారం కార్యాలయం వద్ద నిరసన తెలిపి ఛైర్మన్ అలీమ్ భాషకు వినతి పత్రం అందజేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. పెన్షన్ రూ. 10 వేలు ఇవ్వాలని కోరారు. అలాగే రిటైర్మెంట్ బెనిఫిట్ 10 లక్షలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలన్నారు.

## బడిని మార్చొద్దు - చదువుకు దూరం చేయొద్దు

పుంగనూరు, జూన్ 16, ప్రభాతవార్త గిరిజన విద్యార్థులకు చదువు దూరం చేయకండి, గిరిజన విద్యార్థులను చదువుకు దూరం చేయొద్దని నల్లగుట్టపల్లి తాండా వాసులు కోరారు. గ్రామంలో ఉన్న పాఠశాలను సుమారు 1.5 కిలోమీటర్ల దూరంలో ఉన్న పూజగానిపల్లి పాఠశాలకు మార్పు చేయడం సరికాదన్నారు. ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు బాణావతి, మునీంద్ర నాయక్ తదితరులు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిని సోమవారం కలిసి సమస్యను వివరించారు.

## మా ఊళ్లోనే బడి ఉండాలి



పుంగనూరు రూరల్, జూన్ 16, ప్రభాతవార్త తమ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను యథావిధిగా కొనసాగించాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. పుంగనూరు మండలం మరసనపల్లెలోని పాఠశాలను ఈడికిపల్లికి మార్చారని చెప్పారు. దీంతో విద్యార్థులు చాలా దూరం నడిచి వెళ్లాల్సి వస్తోందన్నారు. గత వారం గ్రీవెన్స్ డేలో సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు మాజీ ఎంపీపీ నరసింహులు తెలిపారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు చేరాలి - కురబ కార్పోరేషన్ డైరెక్టర్ రాజగోపాల్



కుప్పంరూరల్, జూన్ 16 ప్రభాతవార్త విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత లక్ష్యాలు అధిరోహించాలని రాష్ట్ర కురబ కార్పొరేషన్ డైరెక్టర్ రాజగోపాల్ సూచించారు. సోమవారం మండలంలోని వానగుట్టపల్లి జడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు ప్రభుత్వం తరపున విద్యార్థి మిత్ర కిట్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్‌ల చొరవతో విద్యాసంవత్సరం ఆరంభంలోనే విద్యార్థులకు అవసరమైన విద్యాసామగ్రి అందించడం జరుగుతోందన్నారు. ఇచ్చిన మాట మేరకు తల్లికి వందనం హామీని అమలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో నేతలు శివకుమార్, శ్రీనివాసులు ఎస్ఎంసి ఛైర్మన్ రాజశేఖర్, హెచ్‌ఎం రవికుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శాంతిపురం ప్రభుత్వ ఐటిఐలో జాబ్ మేళా

శాంతిపురం, జూన్ 16 ప్రభాతవార్త మండలంలోని తుమ్మిశి ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ఈనెల 18వతేది జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు నూతన ప్రిన్సిపాల్ శేషారెడ్డి తెలిపారు. హిండాల్కో, అమరరాజా, స్కైబర్‌డైనమిక్స్, అంఫెనాల్, షాహీ గార్మెంట్స్, అజిస్టా, బ్రేక్స్ ఇండియా, తేజై కాస్టింగ్స్, టివిఎస్, హావెల్స్, గ్రీన్‌టెక్ సంస్థల ప్రతినిధులు ఈ మేళాకు హాజరవుతారన్నారు. ఇంటర్వ్యూకు హాజరయ్యే అభ్యర్థులు తమ బయోడేటా, ఆధార్ కార్డు, విద్యార్హతల పత్రాలు ఒరిజినల్స్ మరియు నకళ్లతో హాజరు కావాలని ఆయన కోరారు.

## ఎమ్మెల్యేచే సిఎంఆర్ ఎఫ్ చెక్కుల పంపిణి



తిరుపతి విద్య జూన్ 16 ప్రభాత వార్త ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను నలుగురు లబ్దిదారులకు సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తన కార్యాలయంలో అందించారు. 11వ డివిజన్ కు చెందిన రాధాకృష్ణ రాజు సతీమణి వసంత అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. రాధాకృష్ణ రాజుకు రెండు లక్షలా డెబ్బయ్ నాలుగు వేల రెండు వందలా అరవై ఐదు రూపాయలు మంజూరు కాగా ఆ చెక్కు ను ఎమ్మెల్యే ఆయనకు అందించారు. అలాగే 44 వ డివిజన్ కు చెందిన లక్ష్మీదేవికి లక్షా తొంభై మూడు వేల ఆరు వందల నలభై తొమ్మిది రూపాయల చెక్ ను ఎమ్మెల్యే అందించారు ఈమె భర్త సుబ్రమణ్యం శెట్టి అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందారు. కాగా 36వ డివిజన్ ఎస్ డి రోడ్డ్ కు చెందిన ఆర్. భానుప్రకాష్ కు లక్షా నలభై మూడు వేల మూడు వందల ముప్పయ్ ఎనిమిది రూపాయల చెక్ ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఇచ్చారు. అలాగే 8వ డివిజన్ కు చెందిన వై. మురళికి లక్షా ఇరవై ఎనిమిది వేలా నాలుగువందలా తొంభై మూడు రూపాయల చెక్ ను అందుకున్నారు. ఇంటి పెద్ద అనారోగ్యం పాలై తే కుటుంబమంతా ఇబ్బంది పడుతుందని ఆ ఇబ్బందిని కొంతైనా తగ్గించడానికి పెద్దకొడుకుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సిఎంఆర్ ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్నారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు రాజా రెడ్డి, మహేష్ యాదవ్, ఆర్కాట్ కృష్ణప్రసాద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.





తుడా వీసీగా అదనపు బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్‌ను కలిసిన జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, తిరుపతి జిల్లా (డీపీఆర్ఓ) పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన పి. రమేష్‌బాబు

తిరుపతి కలెక్టరేట్, ప్రభాతవార్త



తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ వైస్ ఛైర్మన్‌గా తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శుభం బన్సల్ గారిని తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

తిరుపతి, ప్రభాతవార్త

## ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడండి
### -రూరల్ తహశీల్దార్‌కు వైసిపి నాయకులు వినతి



తిరుపతిరూరల్, జూన్16 ప్రభాతవార్త: తిరుపతిరూరల్ మండలంలో విలువైన ప్రభుత్వ భూములు కనుమరుగైతున్నాయని, ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలని తిరుపతిరూరల్ మండల వైసిపి నాయకులు డిమాండ్ చేసారు. మండల పరిధిలోని పేరూరు గ్రామ పంచాయతీలో ఆక్రమణకు గురైతున్న ప్రభుత్వ భూములను పరిరక్షించాలని తిరుపతిరూరల్ తహశీల్దార్ బి.రామాంజుల నాయక్‌కు వినతిపత్రం అందజేసారు. పంచాయతీలో కాల్వలు, అనాధీనం, డికెటి, కుంటపోరంబోకు స్థలాలు ఆక్రమణకు గురైనాయని తహశీల్దార్ దృష్టి తీసుకొచ్చారు. ప్రభుత్వ స్థలాలలో అక్రమ నిర్మాణాలను తొలగిస్తామని తహశీల్దార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చంద్రమోహన్‌రెడ్డి, వైస్ ఎంపిపి మాధవరెడ్డి, పేరూరు గ్రామ సర్పంచ్ దామినేటి కేశవులు, ఎంపిటిసి ప్రసాద్, మణి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## తెలుగుదేశంలోనే బలహీన వర్గాలకు గుర్తింపు

శ్రీకాళహస్తిరూరల్, జూన్ 16 ప్రభాతవార్త: తెలుగుదేశంలోనే బలహీనవర్గాలకు గుర్తింపు వస్తుందని మండల పార్టీ అధ్యక్షుడు అంక్షితల కృష్ణయాదవ్ అన్నారు. సోమవారం ఆయన్ను మండల పార్టీ నాయకులు నారాయణ పురం గ్రామంలో సత్కరించారు. ఈ సందర్భంగా కృష్ణయాదవ్ మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని గ్రామాలను సర్వతోముఖాభివృద్ధి చేయటం ఒక్క బొజ్జల కుటుంబానికే సాధ్యం అన్నారు. గతంలో బొజ్జల గోపాలకృష్ణారెడ్డి గ్రామాల అభివృద్ధికి ప్రణాళికా బద్దందగా పని చేసారన్నారు. రోడ్లు, చెరువులు బాగుచేయటానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. నేడు ఆయన తనయుడు పరిపాలనంతా ద్వితీయశ్రేణి నాయకులకు అప్పగించారన్నారు. సోమవారం ఆయన నారాయణ పురం పంచాయతీలోని జింగిలిపాళెం, గుంటకిందపల్లి, మద్దిలేడు గ్రామాల్లో కార్యకర్తలతో కలసి అభివృద్ధికి సంబంధించి చర్చించారు. ఈ సమావేశాల్లో తొట్టంబేటి పవన్‌కుమార్, పెంచుల్‌రెడ్డి, సంగటి జగదీశ్వర్‌రెడ్డి, బత్తయ్య, మునిరెడ్డి, వెంకటేశ్వర్లు, నారాయణ పురం మాజీ సర్పంచ్ వెంకటముని, మద్దురవి, కేశవులు, తిరుపాల్ బత్తెయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలకు హెచ్‌పి సిఎల్ చే పాఠ్యసామగ్రి



శ్రీకాళహస్తిరూరల్, జూన్ 16 ప్రభాతవార్త: ఏర్పేడు మండలంలోని పాపానాయుడుపేట యూనిట్‌లో సోమవారం స్థానిక శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి చొరవతో పాఠ్యపుస్తకాలను అందించారు. పార్టీ కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి నాయకులు, హెపిసిఎల్ ప్రముఖులచే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, వంట సామగ్రిని అందించారు. పేటకు సమీపంలోని కుక్కల గుంట పంచాయతీలోని గిరిజన కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు పుస్తకాలు, పేనాలు, పెన్సిల్స్, మధ్యాహ్న భోజన పథకానికి వంట సామగ్రిని అందించారు. ఈ కార్యక్రమాల్లో సేల్స్ ఆఫీసర్ సురేష్ కుమార్, శ్రీలేఖ, పంపిణి దారుల మేలత్తూరు చంద్రశేఖర్, రవి, ఉపాధ్యాయుడు మురళి, అంగన్‌వాడి టీచర్ లక్ష్మీ, జితేంద్ర, గ్రామ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ అంగన్‌వాడిలకు ఇవ్వాలి



తొట్టంబేడు,.జూన్ 16 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలను అంగన్‌వాడిలకు వర్తింపజేయాలని సోమవారం డిమాండ్ చేస్తూ ఏపి ప్రగతి శీల అంగన్ వాడి వర్కర్స్ మరియు హెల్పింగ్‌యూనియన్ అధ్యక్షురాలు జి.భారతి సారథ్యంలో తొట్టంబేడు మండల కార్యాలయం వద్ద భారీ ఎత్తున ధర్నా చేసారు. ఈ సందర్భంగా భారతి మాట్లాడుతూ అంగన్ వాడి కేంద్రాల్లో పసిబిడ్డలను తీర్చిదిద్దే మహిళల పిల్లలకు మాత్రం సంక్షేమ పథకాలు వర్తింపజేయటంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతుందని ధ్వజమెత్తారు. అతి తక్కువ వేతనాలతో విపరీతమైన పని వత్తిడితో వివిధ రకాల సమస్యలకు గురౌతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. అంగన్ వాడి వర్కర్లను ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించాలన్నది ప్రధాన డిమాండ్ అన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రాజెక్టు అధ్యక్షురాలు శోభ, శాంతి, కుమారి, కల్పన, వసంత, పద్మ, మీనాక్షి, పార్వతి, జయంతి, తేజ, జ్యోతి, మణిశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినతి పత్రాన్ని అధికారులకు అందించారు.

## వంతెన నిర్మాణంతో గ్రామ ప్రజల కష్టాలకు విముక్తి : ఎమ్మెల్యే

కేవీబీ పురం, జూన్ 16 ప్రభాతవార్త: జయలక్ష్మిపురం-కాళంగి నదిపై రూ.6.50 కోట్లతో నిర్మించనున్న వంతెననిర్మాణం పూర్తయితే జయలక్ష్మిపురం ప్రజల కష్టాలు పూర్తి స్థాయిలో తొలగిపోతుందని సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం పేర్కొన్నారు. మండలంలోని అంజూరు గ్రామంలో ఐదు లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన సిమెంటు రోడ్లను, అంజూరు అరుంధతివాడలో 38 వేలతో నిర్మించిన పశువుల నీటి తొట్టెను ఆయన ప్రారంభించారు. అనంతరం జయలక్ష్మిపురం గ్రామానికి వెళ్లి వంతెన నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలు సంభవించినప్పుడు జయలక్ష్మిపురం గ్రామ ప్రజలు సుమారు రెండు, మూడు నెలలు అయినా బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోవడం చూస్తూ అనేక సందర్భాల్లో భావోద్వేగానికి గురయ్యానని అన్నారు. వంతెన నిర్మాణానికి శ్రీకారం చుట్టామని ఆదిమూలం అన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి తహసీల్దార్ మధుసూదన్‌రావు, ఎంపీడీవో మాలతి, ఎంఈవో లక్ష్మిపతి, టీడీపీ మండల అధ్యక్షుడు రామాంజులనాయుడు, జిల్లా రైతు అధ్యక్షుడు కనపర్తి గోపినాథ్‌రెడ్డి, టీఎన్‌టీయూసీ అధ్యక్షుడు తెరణి జయరాంరెడ్డి, మాజీ ఎంపీపీ సుబ్రహ్మణ్యం, మాజీ జడ్పీటీసీ శ్రీహరి యాదవ్, సీనియర్ నాయకులు మల్లికార్జున్‌రెడ్డి, యువత అధికార ప్రతినిధి సురేష్‌రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు సురేష్, మహిళా అధ్యక్షురాలు పావని, పాలమంగళం రమేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

## ఈతకు వెళ్లి యువకుడు మృతి

కేవీబీ పురం, జూన్ 16 ప్రభాతవార్త: ఈతకు వెళ్లి యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని అంజూరు గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు, బాధిత కుటుంబ సభ్యుల కథనం మేరకు... అంజూరు గ్రామానికి చెందిన కృష్ణయ్య కుమారుడు విజయకుమార్ (25) స్నేహితులతో కలసి గ్రామ సమీపంలోని బావిలో ఈతకు వెళ్లి ఉన్నట్లుండి ఊపిరాడక బావిలో మునిగి మృతి చెందినట్లు తెలిపారు. ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న ఒక కుమారుడు మృతి చెందడంతో గ్రామంలో విషాధచాయలు అలుముకున్నాయి. విజయకుమార్ మృతి విషయం తెలుసుకున్న సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం నివాళులర్పించి ఆ కుటుంబాన్ని ఆదుకుంటుందని భరోసా కల్పించారు. అలాగే జిల్లా జాయింట్ కలెక్టర్‌తో చరవాణి ద్వారా మాట్లాడి మృతుడు విజయకుమార్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయాలని కోరారు.

## పాఠశాలలు మూత వేయవద్దు : సీపీఎం ధర్నా

కేవీబీపురం, జూన్ 16 ప్రభాతవార్త: కేవీబీ పురం మండలంలోని పలు గ్రామాల్లో పాఠశాలల రద్దుకు నిరసనగా గ్రామస్తులు ఎంఈవో కార్యాలయం వద్దసోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి మద్దతుగా సీపీఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు దాసరి జనార్దన్ పాల్గొని మాట్లాడుతూ అధికారులు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థుల చదువులకు ప్రాధాన్యత ఇవ్వకుండా ప్రభుత్వం చెప్పినట్టు పాఠశాలలను రద్దు చేస్తూ సమీప పాఠశాలల్లో విలీనంచేస్తూ నిర్ణయాలు తీసుకోవడం వలన మారుమూల గ్రామాలైన గురుకుల కండ్రిగ, వగత్తూరు, బంగారమ్మ కండ్రిగ లాంటి గ్రామాల విద్యార్థులు విద్యకు దూరమై నిరక్షరాసులుగా మిగిలిపోయే ప్రమాదంఉందని ఆందోళన వ్యక్తం చేశారు. క్రార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు, సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

## ఉప ఖజానా అధికారిగా ఈశ్వరయ్య



సత్యవేడు, జూన్ 16 ప్రభాతవార్త: సత్యవేడు ఉప ఖజానా అధికారిగా(ఎస్టీవో) కె.ఈశ్వరయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. తొట్టంబేడు ఎస్టీవోగా పని చేస్తున్న ఈశ్వరయ్య సాధారణ బదిలీలో భాగంగా సత్యవేడుకు వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న ఎస్టీవో బదిలీపై కుప్పం వెళ్ళడం జరిగింది. దీంతో ఉప ఖజానా అధికారిగా నూతనంగా నియమితులైన ఈశ్వరయ్య బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఈ నేపథ్యంలో స్థానిక ఇన్‌చార్జి ఎంపీడీవో త్రివిక్రమరావు, జూనియర్ అసిస్టెంట్ నందకుమార్, శ్రీనివాసులు తదితరులు ఉప ఖజానా అధికారి ఈశ్వరయ్యను కలసి ఆయనకు శాలువ కప్పి ఘనంగా సత్కరించారు.

## స్మశాన వాటికకు దారి మార్గం చూపండి సారూ...!

తిరుపతి కలెక్టరేట్, జూన్ 16 ప్రభాతవార్త : సూళ్ళూరు పేట నియోజక వర్గం, తడ మండలం పరిధిలో తడ కండ్రిగ గ్రామంలో స్మశాన వాటికకు వెళ్ళడానికి రైల్వే శాఖకు సంబంధించిన అధికారులు ట్రాక్‌కు అడ్డుగా గోడలు నిర్మించారని, దీంతో స్మశాన వాటికకు వెళ్ళడానికి వీలు లేకుండా పోయిందని, వెంటనే సంబంధిత అధికారులు స్పందించి దారి మార్గం చూపాలని జిల్లా కలెక్టర్‌ను కోరుతూ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బాలగురవం బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వినత పత్రం అందజేశారు. అలానే తడ మండలంలో సుభాషిని గ్యాస్ ఏజెన్సీ వారు వినియోగదారులకు నిబంధనలకు విరుద్ధంగా అధిక ధరలకు గ్యాస్ విక్రయిస్తున్నారని, వేరొక వ్యక్తికి చెందిన అనుమతి లేని గోడౌన్లలో గ్యాస్ సిలిండర్లను ఉంచి దైర్జన్యంగా చేస్తున్నారని కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదులో కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు.

## కబ్జాదారుల నుంచి మా భూమిని మాకు ఇప్పించండి

తిరుపతి కలెక్టరేట్, జూన్ 16 ప్రభాతవార్త : 1981లో సుబ్రమణ్యం రాజు వద్ద నుంచి తిరుపతి నగర పాలక సంస్థ పరిధిలోని ఉపాధ్యాయ నగర్‌లో సర్వేనెం. 11/2బి2లో 12.5 సెంట్ల భూమిని మేము కొన్న స్థలాన్ని కొంత మంది దౌర్జన్యంగా ఆక్రమించుకుని అక్రమ నిర్మాణాలు చేపట్టి అక్కడే తిష్ట వేయడంతో మా స్థలాన్ని కాపాడాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్‌కు బాధితురాలు సంపూర్ణమ్మ ఫిర్యాదు చేశామని, ఆయన ఆదేశాలతో తిరుపతి అర్బన్ తహశీల్దార్ భాగ్యలక్ష్మి 164 బీఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలు చేస్తున్నామని ప్రకటించారు. అయితే మా స్థలంలో ఆక్రమించి నిర్మాణాలు చేసిన వారు వారి అనుచరులను అక్కడే ఉంచుతూ నిర్మాణాలు కొనసాగిస్తున్నారని బాధితురాలు సంపూర్ణమ్మ జిల్లా కలెక్టర్‌కు తిరిగి సోమవారం ఫిర్యాదు చేశారు.

## అన్ని దానాలు కన్న అన్నదానం మిన్న : మేయర్



తిరుపతి కార్పొరేషన్, జూన్ 16 ప్రభాతవార్త : ప్రజలందరికీ ఈశ్వర అనుగ్రహం కలగాలని తిరుపతి మేయర్ డాక్టర్ శిరీష అన్నారు. తిరుపతి ఆర్ సి రోడ్డు, రైతు బజార్ ప్రక్క వీధిలో వెలసి ఉన్న శ్రీ సోమేశ్వర స్వామి ఆలయంలో ప్రతి సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని మేయర్ డాక్టర్ శిరీష ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఆలయ నిర్వాహకులు పి.కుమారి, మేయర్‌కు స్వాగతం పలికి, స్వామి వారి ప్రసాదం అందజేశారు. అనంతరం మేయర్ చేతులు మీదుగా అన్నదానం జరిగింది.

# పాఠశాల బస్సులను కండిషన్లో పెట్టుకోవాలి!




శ్రీకాళహస్తి, జూన్ 16 ప్రభాతవార్త : ఎంతో భవిష్యత్తు ఉన్న భావి భారత పౌరులను తీసుకెళ్ళె బస్సులను మంచి కండిషన్లో పెట్టుకోవాలని, అన్ని రికార్డులను పక్కాగా ఉండాలని శ్రీకాళహస్తి మోటార్ వాహనాల తనిఖీ అధికారి దామోదర్‌రెడ్డి సూచించారు. సోమవారం ఆయన కార్యలయంలో శ్రీకాళహస్తిలోని కార్పొరేట్ కళాశాలలు, పాఠశాలల కరస్పాండెంట్‌లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కొత్త విద్యాసంవత్సరం ప్రారభం అయ్యిందని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తిలో 90 పాఠశాలల బస్సులు నడుస్తున్నాయని వాటిలో 70 బస్సులు ఫిటినెస్ పొందాయని 20 బస్సులను తనిఖీ చేయాల్సి ఉందని దామోదర్ నాయుడు వివరించారు. ఇక విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలలు వాటి నిర్వాహకులపై నమ్మకంతో తమ పిల్లలను బస్సుల్లో పంపుతున్నారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిర్వాహకులు డ్రైవర్లను నియమిం చుకునే సమయంలో ఆతని అర్హత, అనుభవాన్ని పరిగణలోకి తీసుకోవాలన్నారు. గతంలో ఆయన పని చేసిన తీరును కూడా ప్రామాణికంగా తీసుకోవాలని ఆర్‌టిఓ సూచించారు. ముఖ్యంగా డ్రైవర్లుగా నియమించుకునే వారికి ఖచ్చితంగా డ్రైవింగ్ లైసెన్సు కనీసం 5 సంవత్సరాల అనుభవం ఉండేటట్లు చూడాలన్నారు. సాధ్యమైనంత వరకు 60 సంవత్సరాలు పైబడని వారిని నియమించుకొని నిబంధనలను పాటించాలని దామోదర్‌నాయుడు తెలిపారు. ఈ సమావేశంలో ఆక్స్ ఫర్డ్ పాఠశాల కరస్పాండెంట్ చెవిరెడ్డి మధుసూధనరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలను, స్థానిక అధికారి సూచనల్ని తప్పక పాటిస్తామని వివరించారు. శ్రీకాళహస్తి, ఏర్పేడు మండలాల్లోని పాఠశాలల యాజమాన్యాల తరఫున పలువురు హారజరయ్యారు.

## మండలంలో సాంకేతిక వ్యవసాయ అభివృద్ధికి కృషి చేస్తా



తిరుపతిరూరల్, జూన్16 ప్రభాతవార్త: తిరుపతిరూరల్ మండల వ్యవసాయాధికారిగా ఏవి.సుబ్బారావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. నాగలాపురం వ్యవసాధికారిగా ఉన్న సుబ్బారావు సాధారణ బదిలీలలో భాగంగా తిరుపతి రూరల్ మండలానికి బదిలీపై వచ్చారు. ఇక్కడ వ్యవసాధికారిణిగా పని చేసిన మమత బదిలీపై రామచంద్రాపురం మండలానికి వెళ్ళారు. వ్యవసాధికారిగా బాధ్యతలు చేపట్టిన సుబ్బారావు మాట్లాడుతూ మండల రైతులు వ్యవసాయ రంగంలో నూతన టెక్నాలజీని అందిపుచ్చుకుని అధిక దిగుబడులు సాధించే దిశగా కృషి చేస్తానని తెలిపారు. తిరుపతిరూరల్ మండలం అన్నదాత సుఖీభవ పథకానికి రైతులు ఇకెవైసి చేసుకోవాలని సూచించారు.

## డ్రైవర్లు స్కూల్ బస్సులపై అవగాహన ఉండాలి



తిరుపతి(రవాణ), జూన్ 16ప్రభాతవార్త: విద్యాసంస్థలు తెరచుకుని పాఠశాలలు, కళాశాలలు పున:ప్రారంభమైన సమయంలో స్కూల్, కాలేజీల బస్సుల సామర్థ్యంపై రవాణాశాఖ, పోలీసులు తనిఖీలు చేస్తున్నారు. బస్సులు, వ్యాన్‌ల సామర్థ్యం ,విద్యార్థుల భద్రత, ఈ బస్సుల వేగం ,డ్రైవర్ అనుభవం, లైసెన్స్‌లు తనిఖీ చేశారు. సోమవారం తిరుపతి ఎంవిఐ ఆంజనేయ ప్రసాద్, ఏఎంవిఐ ప్రసాద్‌వర్మ, సిఐ మురళీమోహన్, ఎస్ఐ అనిల్‌కుమార్ సిబ్బందితో కలసి ఒకసారి తనిఖీలు చేశారు. పలుచోట్ల తిరపతిలో చేపట్టిన బస్సుల తనిఖీల్లో వాహనాల సామర్థ్యం ,ఆర్‌సి డాక్యుమెంట్స్, సురక్షితంగా సీట్లు, విద్యార్థులను ఎక్కించుకుని దిగేసమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు

## ఆకట్టుకున్న శతావధాని భరత్‌శర్మ ప్రవచనం

తిరుపతి(రవాణ), జూన్ 16ప్రభాతవార్త: అన్నమాచార్య కళా మందిరంలో సోమవారం సాయంత్రం సుందరకాండ హనుమద్వైభవం గురించి శతావధాని ఉప్పలడడియం భరత్‌శర్మ ఆధ్యాత్మిక ప్రవచనం చేశారు. సుందరకాండ సకలసౌభాగ్యమని, హనుమంతుని అనుగ్రహంచేత ఏదైనా సాధించే శక్తిని పొందగలమని భరత్‌శర్మ తెలిపారు. రామాయణమహత్యం, రామాయణంలో సుందరకాండ మహత్యం, శ్రీరాముని కార్యం తదితర విశేషాలను శర్మ తెలిపారు. ప్రవచనాలు శ్రోతలను ఆకట్టుకోవడంతో రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాధరెడ్డి, కళాకారులు టీచర్ తిరుమలయ్య, ప్రభాకర్ నాయుడు, సుబ్రమణ్యంరెడ్డి, సురేష్‌స్వామి తదితరులు శరత్‌స్వామిని ఘనంగా సన్మానించారు.

## లోకక్షేమం కోసం ప్రత్యేక పూజలు

తిరుపతి(రవాణ), జూన్ 16ప్రభాతవార్త: లోకక్షేమం కాంక్షిస్తూ, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు కలగాలని వేడుకుంటూ తిరువణ్ణామలై అరుణాచలేశ్వరస్వామిని పూజించారు. బిజెపి నాయకులు గుండాల గోపీనాదరెడ్డి కుటుంబం, పార్టీ నేతలు కలసి సోమవారం అరుణాచలేశ్వరస్వామి అభిషేకంసేవలో పాల్గొన్నారు. ఆలయంలోపల అర్చకులు స్వామివారి దర్శనం చేయించతీర్థప్రసాదాలు అందజేశారు. జ్యోతి, మోహన్‌కుమార్ శాంతి, ధనలక్ష్మి పాల్గొని పూజలు చేశారు

## కార్మికులకు వెంటనే వేతనాలు చెల్లించాలి

### - సీఐటీయూ, ఏఐటీయూసీ డిమాండ్

తిరుపతి హెల్త్, జూన్ 16 ప్రభాతవార్త : రుయా ఆస్పత్రిలో పనిచేస్తున్న ఏఎన్ సర్వీస్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న మూడు నెలల వేతనాలు చెల్లించాలని సీఐటీయూ, ఏఐటీయూసీ నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం సూపరింటెండెంట్ ను కలిసి వారు వినతి పత్రం అందజేశారు. నేతలు వేణుగోపాల్, మహేంద్ర మాట్లాడుతూ పెరిగిన ధరలతో ఇంటి అద్దెలు, స్కూలు ఫీజులు కట్టలేక కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మూడు నెలలు గడుస్తున్నా జీతాలు చెల్లించక పోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు బుజ్జి, కార్మికులు నిర్మల, ఉషారాణి, భాను, అనురాధమ్మ, రమణమ్మ, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



తిరుపతి హెల్త్, జూన్ 16 ప్రభాతవార్త : యోగాతో అందరికి సంపూర్ణ ఆరోగ్యం వస్తుందని ఎస్.వి వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవి ప్రభు అన్నారు. ఇందిరాబాయ్ ఆడిటోరియంలో సోమవారం యోగాంధ్ర కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. యోగాతో మానవుడు ఆరోగ్యంగా జీవించవచ్చునన్నాడు. ఈ కార్యక్రమంలో రుయా ఆస్పత్రి సూపరింటెండెంట్ జె. రాధా, వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మూర్తి, డాక్టర్ రోజా రమణి, డాక్టర్ రవీంద్ర, రుయా ఆస్పత్రి అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కనకనరసారెడ్డి, నర్సింగ్ కళాశాల సిబ్బంది, విద్యార్థులు, ఎస్.వి కళాశాల పీఆర్వో వీరకిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ వేరుశెనగ విత్తనాలు అర్హులకు అందేనా..?

### మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి

రామచంద్రాపురం, జూన్ 16 ప్రభాతవార్త: సబ్సీడీ వేరుశెనగ విత్తనాలు అర్హులైన రైతులకు అందేనా అని మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి ప్రశ్నించారు. సోమవారం రామచంద్రాపురంలో ఆయన విలేకరులతో మాట్లాడు తూ వేరుశెనగ విత్తనాల పంపిణీ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్‌లు, ఎంపిటిసిలకు సమాచారం అందించకుండా ప్రోటోకాల్ నింబంధనలను అధికారులు విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు. ముందస్తు ప్రణాళిక ప్రకారం నిబంధనలకు వ్యతిరేకంగా ప్రారంభోత్సవానికి ముందే టిడిపి నాయకులకు, కార్యకర్తలకు కూపన్లు జారీచేసి విత్తనాలను ఖాళీ చేశారని అన్నారు. దీంతో అర్హులైన రైతులకు వేరుశెనగ విత్తనాలు అందని ద్రాక్షగా మారిందన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు రాజకీయ నాయకుల వత్తిళ్ళకు తలొగ్గి నిబంధనలను నీరుగారుస్తున్నట్లు వాపోయారు.

## రైతులు ఈ పంట నమోదు తప్పనిసరి



రామచంద్రాపురం, జూన్ 16 ప్రభాతవార్త: రైతులు తాము పండించే పంటలకు ఈ పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని టిడిపి మండల అధ్యక్షుడు తిరుమల రెడ్డి అన్నారు. సోమవారం మిట్టూరు కమ్యూనిటీ హాల్లో వ్యవసాయ అధికారి మమతతో కలసి వేరుశెనగ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికారు ప్రతినిధి చినబాబు, నాయకులు జనార్ధన్ చౌదరి, మధుసూదన్ రెడ్డి, సాయి ప్రసాద్ రెడ్డి, త్యాగరాజ రాయల్, రెడ్డెప్ప నాయుడు, ప్రసాద్, నరశింహారెడ్డి, ఆర్ఐ లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఫిట్నెస్ లేని వాహనాలు వినియోగిస్తే చర్యలు తప్పవు



రేణిగుంట జూన్ 16 ప్రభాతవార్త: ఫిట్నెస్ లేని వాహనాలను వినియోగిస్తే చర్యలు కఠినంగా ఉంటాయని రేణిగుంట డిఎస్పి శ్రీనివాసరావు, రేణిగుంట అర్బన్ సీఐ జయచంద్ర, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మోహన్ కృష్ణ హెచ్చరించారు. రేణిగుంట శ్రీ శ్రీనివాస జూనియర్ కాలేజ్ ఆవరణలో రేణిగుంట అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని విద్యాసంస్థలకు విద్యార్థులను తరలించే వాహనాలను పోలీస్, ట్రాన్స్పోర్ట్ అధికారులు సోమవారం తనిఖీలు చేశారు. వాహనాల యజమానులు, ట్రాన్స్పోర్ట్ నిర్వాహకులు, డ్రైవర్లు, క్లీనర్లతో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. వాహనాల రికార్డులను, ఫిట్నెస్ను ట్రాన్స్పోర్ట్ అధికారులు పరిశీలించారు. డ్రైవర్ల లైసెన్సులపై ఆరా తీశారు. వాహనాల యజమానులకు డ్రైవర్లకు విధుల నిర్వహణ, ట్రాఫిక్ రూల్స్ పై వివరణ ఇచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలను విద్యార్థుల తరలింపుకు ఉపయోగిస్తే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు.

## సౌర విద్యుత్తు... పర్యావరణాన్ని కాపాడుతుంది

రేణిగుంట జూన్ 16 ప్రభాతవార్త: సౌర విద్యుత్తు పర్యావరణాన్ని కాపాడుతుందని విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులు అన్నారు. రేణిగుంట ఏపీ ఎస్పీడీసీఎల్ సబ్ డివిజన్ ఇంజనీర్ కార్యాలయం వద్ద సోమవారం ప్రధాన మంత్రి సూర్యఘర్ యోజనపై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో పలువురు విద్యుత్ అధికారులు మాట్లాడుతూ సౌర విద్యుత్ రూట్ ప్లాంట్ ఇంటిపై ఏర్పాటు చేసుకుంటే ప్రతి వినియోగదారుడు విద్యుత్ ఉత్పత్తిదారుడు అవుతాడని, వినియోగానికి మించిన విద్యుత్ ఉత్పత్తి అయితే మిగులు విద్యుత్ ను ప్రభుత్వం గ్రిడ్‌కు అనుసంధానం చేసి డబ్బులు చెల్లిస్తుందన్నారు. తద్వారా వినియోగదారుడు లాభపడే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో తిరుపతి జిల్లా నోడల్ ఆఫీసర్ వాసవిలత, ఈ ఆపరేషన్స్ చంద్రశేఖర రావు, విశ్రాంత ఎస్ ఈ దేవేంద్రనాద్‌రెడ్డి, రేణిగుంట సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్ బాబు, ఏఈలు పుణ్యకోటి, హరి ప్రసాద్, లైన్ ఇన్స్పెక్టర్లు, లైన్మెన్లు, అసిస్టెంట్ లైన్మెన్లు, విద్యుత్ సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.

## రేణిగుంట కార్యదర్శిగా మాధవి



రేణిగుంట జూన్ 16 ప్రభాతవార్త: మేజర్ పంచాయతీ కార్యదర్శిగా మాధవి సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహించిన మణి తిరుచానూరు మేజర్ పంచాయతీకి బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో పిచ్చాటూరు మండలం నాగళత్తూరు పంచాయతీ నుండి మాధవి రేణిగుంటకు బదిలీపై వచ్చారు.

## రోడ్డు మరమ్మతులు చేయండి

రేణిగుంట, జూన్ 16 ప్రభాతవార్త: రేణిగుంట బీసీ హాస్టల్ కు వెళ్లే రోడ్డు మార్గాన్ని మరమ్మతులు చేయాలని జన విజ్ఞాన వేదిక కార్యదర్శి కుప్ప స్వామి, విద్య వికాస వేదిక కన్వీనర్ వెంకటరమణ ఇన్చార్జి ఎంపీడీవో ప్రభురావుకు సోమవారం వినతి పత్రం సమర్పించారు. దాదాపు రోడ్డు గుంతల మయంగా మారి సంవత్సరాలు గడుస్తున్న ఇంతవరకు అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సదరు రోడ్డు ఏపీఐఐసీ పరిధిలో ఉండడం వల్ల రోడ్డు నిర్మాణం చేయలేకపోతున్నామని అధికారులు దాటవేస్తున్నారన్నారు. రోడ్డు మరమ్మత్తు లేదా నూతన రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## అర్ధశాస్త్ర విభాగపతిగా ప్రొఫెసర్ రాధిక



తిరుపతి విద్య, జూన్ 16 ప్రభాతవార్త: ఎస్వీయూ అర్థశాస్త్ర విభాగపతిగా ప్రొఫెసర్ రాధిక సోమవారం బాధ్యతలు స్వీకరించారు. 2008లో అర్థశాస్త్ర విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులలో చేరిన ఆమె అంచెలంచెలుగా ఎదుగుతూ అనేక మంది విద్యార్థులకు పీహెచ్, ఎంఫిల్ కోర్సులకు పరిశోధనా మార్గదర్శకురాలిగా పనిచేశారు. అలాగే బోర్డు ఆఫ్ స్టడీస్ సభ్యురాలిగా కూడా విశేష సేవలందించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమె మాట్లాడుతూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విభాగాభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ సునీత, అకడమిక్ కన్సల్టెంట్లు రమేష్, ప్రతాప్, శివ, కుమార్ రాజా, గీత కుమారి, సుబ్రమణ్యం, పరిశోదక విద్యార్థులు అశోక్, శ్రీనివాసులు, జయప్రకాష్ పాల్గొని ఆమెను ఘనంగా సన్మానించి అభినందించారు.

## స్కౌట్స్ అండ్ గైడ్స్ నూతన కార్యవర్గం ఎన్నిక



తిరుపతి విద్య, జూన్ 16 ప్రభాతవార్త: హిందుస్తాన్ స్కౌట్ అండ్ గైడెన్స్ నేషనల్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ యూత్ హాస్టల్ నందు సోమవారం హిందుస్తాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 2025-2028 సంవత్సరానికి గాను నూతన రాష్ట్ర కార్యవర్గ ఎన్నిక బ్యాలెట్ పద్ధతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి హబీబ్ బాషా మాట్లాడుతూ కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖకు పేట్రన్గా భాధ్యతలు స్వీకరించారని తెలిపారు. ప్రెసిడెంట్ గా సింగూరు మోహన్రావు, ఛైర్మన్‌గా పుల్లూరు దయాకర్, సెక్రటరీగా బానా నాగేశ్వరరెడ్డి, ట్రెజరర్ గా బీఎస్ చంద్రమోళేశ్వరరావు ఎంపికయ్యారని తెలిపారు. అలాగే ఛీఫ్ కమిషనర్‌గా మురళినాయుడు, స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్గా తుంగ శ్రీకాంత్ ను ఎన్నుకోవడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అతుల్ కుమార్ సోధాని, రఘువీర్ చౌదరి, వెంకట అప్పల నాయుడు, సిడగ రోహిణి, సభ్యులు పాల్గొన్నారు.

## కళకళలాడుతున్న కళాశాలలు



తిరుపతి విద్య, జూన్ 16 ప్రభాతవార్త : టీటీడీ డిగ్రీ కళాశాలలతో పాటు పద్మావతి మహిళా వర్సిటీ, ఎస్వీయూ పరిధిలోని అన్ని డిగ్రీ, పీజీ కళాశాలలు సోమవారం నుంచి పునఃప్రారంభమయ్యాయి. దీంతో కళాశాలలకు విద్యార్థులు తమ తల్లిదండ్రుల సహకారంతో ఒక్కొక్కరుగా చేరుకుంటున్నారు. తల్లిదండ్రులు వ్యయప్రయాసల కోర్చి విద్యార్థినులను వసతి గృహాలలో విడిచిపెట్టేందుకు సుదూర ప్రాంతాల నుంచి తల్లిదండ్రులు లగేజీ బ్యాగులు, పెట్టేలను మోసుకుని వస్తున్నారు.

## ఈ నెల 18 నుంచి ప్లాస్టిక్ నిషేధం

శ్రీకాళహస్తి, జూన్ 16 ప్రభాతవార్త : ఈ నెల 18 నుంచి శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో పూర్తిగా ప్లాస్టిక్ నిషేధాన్ని విధిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ సంజీవ్‌కుమార్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్లాస్టిక్ నిషేధానికి సంబంధించి ప్రజల్లో చైతన్యం తెచ్చామని ప్రస్తుతం సంపూర్ణనిషేధానికి సహకరించాలని సూచించారు. ప్రభుత్వం కూడా ప్లాస్టిక్ వాడకంపై సీరియస్‌గా ఉందన్నారు. గాంధీ జయంతి అక్టోబర్ 2 నాటికి సంపూర్ణ నిషేధంగా మారాలన్నారు. ఇందుకు వ్యాపారులు ప్రజలు సహకరించాలని పిలుపు నిచ్చారు. నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరిధిలో చర్యలు తీసుకుంటామని కమిషనర్ వివరించారు.

## 21మహాభారత పఠనం ప్రారంభం



శ్రీకాళహస్తి, జూన్ 16 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో మహోత్సవాలకు సోమవారం శ్రీకారం చుట్టారు. మహభారత పఠనాన్ని ప్రారంభించారు. ఇక్కడ 21 రోజుల పాటు భారత పఠనం చేయటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో మధ్యాహ్నం భారత పఠనం ఇందులో అంశాలను రాత్రి రంగస్థల నటులచే నాటకాలు వేయటం జరుగుతుంది. ఈనేపధ్యంలో భారతంలోని ఒకట అధ్యాయాన్ని సోమవారం ఏర్పేడు మండలం వికృతమాలకు చెందిన చెంచుకృష్ణపిళ్ళె చదవటం ప్రారంభించారు. ఈ నెల 27 నుంచి 6వ తేది వరకు ప్రధాన ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇందుకు ఆలయాన్ని ముస్తాబు చేస్తున్నారు. జూన్ 27న అంకురార్పణ, ధ్వజారోహణం, 28న పాండవ విద్యాభ్యాసం, 29 హిండింబాసుర బకాసుర వధ, 30 మత్స్య యంత్రఛేదనం, జూలై 1నద్రౌపదీ కళ్యాణం, 2న రాజసూయయాగం, 3న ద్రౌపదీ వస్త్రాపహరణ, 4న అర్జున తపస్సు, 5న ఉత్తర గోగ్రహణం అవుల మల వేయటం, 6 ఉదయం దుర్యోధన దుశ్శాసన వధ, రాత్రి అగ్నిగుండం, 7న వసంతోత్సవం, ధ్వజావరోహణం 8న కుంభం, 9న పార్వేట ఉత్సవం నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నారు. చిన్న ఆలయాల ఇన్‌చార్జి లక్ష్మయ్య పర్యవేక్షణలో భారత పఠనం ప్రారంభం అయ్యింది.

## శివయ్య సేవలో సుద్దాల ఆశోక్ తేజ



శ్రీకాళహస్తి, జూన్ 16 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన వాయులింగేశ్వరుని ఎసేవలో సోమవారం ప్రముఖ కవి, రచయిత సుద్దాల ఆశోక్‌తేజ కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు. శ్రీకాళహస్తితో సుపరిచయస్థులైన కవికి రాష్ట్ర ఆర్యవైశ్య మహాజన కార్యదర్శి ఐతా మురళి దర్శనం ఏర్పాట్లు చేసారు. ఆలయంలోని స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం తరువాత వారికి ఆలయ మర్యాదలతో ఆశీర్వదించారు. ఆలయ వేదపండితులచే శేష వస్త్రాలు, ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమాల్లో ప్రజా కళావేదిక వ్యవస్థాపకులు అరవ జయపాల్ తదితరులు పాల్గొన్నారు.

## 21న మెగా యోగా దినోత్సవం

శ్రీకాళహస్తి, జూన్ 16 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగా మాసోత్సవాల్లో భాగంగా ఈ నెల 21 శ్రీకాళహస్తి మున్సిపాలిటి సారథ్యంలో పట్టణ నడిబొడ్డులోని రాజగోపురం వద్ద నిర్వహించుటకు ఆదేశాలు అందాయి. ఈ మేరకు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఏర్పాట్లను డెమో రూపంలో సోమవారం జిల్లా టూరిజం అధికారి ఎం.జనార్ధన్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సంజీవయ్య, టూరిజం ఇంజనీర్.డిఎల్‌డిఓ, మున్సిపల్ ఇంజనీర్ తదితరులు పరిశీలించారు.

## రైతులకు యూరియా పంపిణి

శ్రీకాళహస్తిరూరల్, జూన్ 16 ప్రభాతవార్త : ఏర్పేడు మండలం ముసలిపేడు గ్రామంలో సోమవారం రైతులకు రైతు భరోసా కేంద్రం ద్వారా యూరియాను అందించారు. కకేంద్రం అధికారి వినూత్ కుమార్‌రెడ్డి సారథ్యంలో యూరియాను పంపిణి చేసారు. ఈ కార్యక్రమాల్లో ముసలిపేడు సరస్వతి కండ్రిగ రైతులకు పంపిణి చేసారు. వరి నాట్లు సమయంలో ఏ ఎరువుల దుకాణం వద్దకు వెళ్ళినా యూరియా దొరకక పోవటంతో రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. రైతులకు అవసరమైన యూరియా కోసం దుకాణాలకు వెళితే ఒక బస్తా తీసుకుంటే దానికి బదులు రెండు రకాలు ఇతర మందులుతీసుకుంటే ఒక యూరియా బస్తా ఇస్తామని దుకాణం దారులు పేచీ పెట్టడంతో రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. అందుకు రైతులు సకాలంలో రైతు భరోసా కేంద్రాలకు వెళ్ళి ముందుగానే నమోదు చేసుకొని నగదు చెల్లించి యూనరియాను పొందవచ్చునని వివరించారు.

# ఎమ్మెల్యేచే ప్రారంభోత్సవాలు



చిట్టమూరు జూన్ 16 ప్రభాతవార్త : మండలంలో పలు అభివృద్ధి పనులకు గూడూరు శాసనసభ్యులు సునీల్ కుమార్ ప్రారంభోత్సవాలు చేపట్టారు. ఆదివారం సాయింత్రం తెదేపా చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. తాడిమేడు,కోగిలిలలో 20 లక్షలు, మల్లాంలో 20 లక్షలు, ఎల్లసిరిలో 15 లక్షలు,యాకశిరిలో 5 లక్షలతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. ఎల్లసిరిలో మరో 15 లక్షలతో మెటల్ రోడ్డు కూడా ఆయన మండల బీసీ సంఘం అధ్యక్షులు కాపులూరు చెంచు రామయ్య ఆచారితో కలిసి ప్రారంభించారు. మల్లాంలో స్థానిక తెదేపా నాయకులు దువ్వూరు మస్తాన్ రెడ్డి, దువ్వూరు భారతమ్మ, కామిరెడ్డి సునీల్ రెడ్డి తదితరులతో 21.80 లక్షలతో రైతు సేవా కేంద్రం,43.60 లక్షలతో సచివాలయ భవనాన్ని ప్రారంభించారు. యాకశిరిలో ఆర్డీఎస్ నిధులతో నూతనంగా నిర్మించిన సబ్ స్టేషను స్థానిక తెదేపా నాయకులు బసిరెడ్డి హరికృష్ణ రెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యులు మండల తెదేపా ప్రధాన కార్యదర్శి గంపల్లి చిన్నారావు తో ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జనార్దన్ రెడ్డి, గుండు బోయిన కస్తూరయ్య, అరవపాలెం సర్పంచ్ రాజేష్‌రెడ్డి, ఓమన్ రావు, తాడుమేడు నాయకులు ఈదురు సుందరయ్య, గిరి నాయుడు, రషీద్ భాయ్, మోహన్ రెడ్డి,ఎస్సీ నాయకులు వాటం భేటీ వెంకటేశ్వర్లు, శ్రావణ్ మండల స్థాయి అధికారులు, నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు



గూడూరు, జూన్ 16 ప్రభాతవార్త: మండల పరిధిలోని వెందోడు గ్రామంలో స్విమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలును నిర్వహించారు. అనంతరం ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధిని ముందుగా గుర్తిస్తే నయం చేసుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి జ్యోతి, డాక్టర్ హరిత, ఎన్. మస్తానయ్య, ఏఎన్ఎం రత్నకుమారిలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు



చిల్లకూరు, జూన్ 16 ప్రభాతవార్త: చిల్లకూరులోని శంకరన్ గిరిజన కాలనీ నందు ఆధార్ నమోదు కార్యక్రమాన్ని శాసన సభ్యులు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో మాజీ పెంచలకోన ఆలయ ట్రస్ట్ చైర్మెన్ తానంకి నానాజి సహకారం ఎంపిడిఓ గోపి మండలంలో ప్రతి గ్రామంలో ఎస్టి కులాలకు ఆధార్ క్యాంప్ నిర్వహించి సర్టిఫికెట్లు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నెల్లూరు రామమూర్తి, తెలుగుదేశం నాయకులు, గ్రామస్తులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సహాయానిధి చెక్కులను పంపిణీ



చిల్లకూరు, జూన్ 16 ప్రభాతవార్త: అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకోవడానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 78 వేల 1900 రూపాయల 3 చెక్కులను గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు పాశిం సునీల్ కుమార్ పంపిణీ చేసారు. గూడూరు మండలం కొమ్మనెటూరు గ్రామానికి చెందిన వేడిచర్ల చెంచమ్మకి 45000, కాంద్ర గ్రామానికి చెందిన కొండూరు చైతన్యకి 10190, కొండాగుంట గ్రామానికి చెందిన పెళ్లూరు మంజులకి 23000 రూపాయలను అందించారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## రోడ్డు ఏర్పాటు చేయాలి: సిపిఎం డిమాండ్



ఓజిలి, జూన్ 16 ప్రభాతవార్త : ఓజిలి మండలం తహశీల్దార్ కార్యాలయం వద్ద ఏనుగువాడ గ్రామ గిరిజనులకు వెంటనే రోడ్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఏపీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఎం పార్టీ నాయకులు రెడ్డిపల్లి జంగయ్య శివకవి ముకుంద మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుండి ఏనుగువాడ గిరిజనులకు రోడ్డు వేయకపోవడం సిగ్గుచేటని అన్నారు. గిరిజనులు పేదలు అంటే ఈ పాలకులకు పట్టదా అని ప్రశ్నించారు అధికారులు పాలకులు వెంటనే స్పందించి ఏనుగువాడి గిరిజనులకు రోడ్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన కాలనీ వాసులు చిన్నయ్య, ఈశ్వరయ్య , ఏ గోపాల్, వెంకటస్వామి, సురేష్, చిన్న పెంచలయ్య పాల్గొన్నారు. రోడ్డు వెయ్యలేని పక్షంలో సిపిఎం గిరిజన సంఘ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాల్ని ఉధృతం చేస్తామని అన్నారు.

## గ్రీవెన్స్‌లో ఏడు అర్జీలు



వాకాడు, జూన్ 16 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గ్రీవెన్స్ కార్యక్రమంలో భాగంగా సోమవారం తహశీల్దార్ రామయ్య ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని వివిధ గ్రామాల నుండి ఏడు అర్జీలు వచ్చాయని తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన అర్జీలలో ఆరు రెవిన్యూకు సంబంధించినవి, ఒక పంచాయతీకి సంబంధించిందని తెలిపారు. ఈ గ్రీవెన్స్‌లో మండల స్థాయి అధికారులు తదితరులు ఉన్నారు.

## డిపో మేనేజర్‌పై నిరసన వ్యక్తం చేసిన కార్మికులు



వాకాడు, జూన్ 16 ప్రభాతవార్త: మండలంలోని వాకాడు ఆర్టీసి డిపో మేనేజర్ వైఖరిని వ్యతిరేకిస్తూ సోమవారం నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ కార్మికులు డిపో గేట్ వద్ద రెడ్ బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ డిపో కమిటీ పిలుపు మేరకు డిఎం పనితీరుపై వ్యతిరేకంగా ఎర్ర బ్యాడ్జిలతో డ్యూటీలో ఉన్న తాము కొద్ది సేపు నిరసన వ్యక్తం చేయడం జరిగిందన్నారు. డిపోలో పని చేస్తున్న కార్మికుల పట్ల డిఎం పక్షపాతంతో వ్యవహరిస్తున్నారన్నారు. డిపోలో ఉన్న ఓ యూనియన్‌కు అధిక ప్రాధాన్యతనిచ్చి మిగిలిన వారిని చిన్న చూపు చూస్తున్నారన్నారు. డిపో లోని బస్సు సర్వీసులను డిఎం తన ఇష్టానుసారంగా నడిపి కార్మికులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. అనంతరం వాకాడు గొల్లపాలెం గ్రామానికి చెందిన మాజీ ఏఎంసి చైర్మన్, టిడిపి నాయకులు పాపారెడ్డి మనోజ్ కుమార్‌రెడ్డిని ఎన్ఎంయూఎ నాయకులు కలసి తమ గోడును వినిపించారు. ఎన్ఎంయూఎ డిపో గౌరవ అధ్యక్షులుగా నిలవాలని మనోజ్ కుమార్ రెడ్డిని కోరారు.

## పూరిల్లు దగ్ధం

వాకాడు, జూన్ 16 ప్రభాతవార్త: మండలంలోని చినతోట గ్రామంలోని గిరిజన కాలనీకి చెందిన చెంచయ్య, మైత్రి దంపతులకు చెందిన పూరిల్లు ఆదివారం రాత్రి కాలి బూడిదయ్యింది. రాత్రి దేవుడు పటాల వద్ద వెలిగించిన నూనె ప్రమిద దీపాన్ని ఎలుకలు ధ్వంసం చేయడంతో మండుతున్న దీపం పూరిల్లుకు అంటుకుని మంటలు చెలరేగి కాలిబూడిదయ్యింది. దీంతో సర్వం కోల్పోయిన గిరిజన కుటుంబానికి ఏఆర్డి సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందించారు. అందులో ఏఆర్డి సంస్థ రూ. 10 వేలు, గ్రామానికి చెందిన మునిశేఖర్ రూ. 5 వేలు అందించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్డి సంస్థ ప్రతినిధులు రామానుజం, పర్యావరణ యువజన సంఘం అధ్యక్షుడు సుబ్రమణ్యంలు పాల్గొన్నారు.

## పాఠశాల ఉంచాలని కలెక్టర్‌కు వినతి పత్రం



వాకాడు, జూన్ 16 ప్రభాతవార్త : మండలం కాశీపురం గ్రామంలో యధాతధిగా ప్రాథమిక పాఠశాలను కొనసాగించాలని పంచాయతీ సర్పంచ్ వేమిరెడ్డి మమత జిల్లా కలెక్టర్‌కు సోమవారం తిరుపతిలో జరిగిన గ్రీవెన్స్ డేలో వినతి పత్రం అందజేశారు. కాశీపురంలో ఉన్న ప్రాథమిక పాఠశాలను కొండాపురం గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో కలపడం వలన సుమారు 4 కిలోమీటర్లు నడవ వలసి ఉందని ఆ దారిలో ఎలాంటి వాహనాలు లేవని, కనీసం ఆర్టిసి బస్సు కూడా రాదని విద్యార్థులు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని వాస్తవ పరిస్థితులను పరిగణలోకి తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు సర్పంచ్ వేమిరెడ్డి మమత కోరారు. కాశీపురం పక్క గ్రామమైన జాంద్రపేటలోని ప్రాథమిక పాఠశాలను కాశీపురంలోని ప్రాథమిక పాఠశాలలో కలిపి పాఠశాలను కొనసాగిస్తే, రెండు గ్రామాల విద్యార్థులకు సౌకర్యంగా ఉంటుందని జిల్లా కలెక్టర్‌కి సర్పంచి విజ్ఞప్తి చేసారు. కలెక్టర్ పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు సర్పంచ్ మమత తెలిపారు.

## ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఏడుకొండలు



వెంకటగిరి, జూన్ 16 ప్రభాతవార్త: నూతన ఎస్సైగా ఏడుకొండలు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎస్సై కావాలి సుబ్బారావును ఎస్పీ జయవర్ధన్ రాజు వీఆర్‌ఓ పంపడం పాఠకులకు తెలిసింది. వీఆర్‌లో ఉన్న ఎస్ఐ వేడుకొండలను వెంకటగిరికి బదిలీ చేశారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని చెప్పారు. చోరీల నివారణ వాటిపై ప్రత్యేక నిఘ పెడతామని తెలిపారు.

## విద్యార్థుల ఆందోళన

కోట, జూన్ 16 ప్రభాతవార్త: జాతీయ నూతన విద్యా విధానంలో భాగంగా మేజర్ పంచాయతీ కోటలోని నార్తగిరిజన కాలనీ ప్రాథమిక పాఠశాల 3, 4, 5 తరగతులను కిలోమీటరు దూరంలో ఉన్న జరుగుమల్లి గ్రామ పాఠశాలకు విలీనం చేశారు. దీంతో సోమవారం విద్యార్థులు అక్కడికి వెళ్లకుండా బైఠాయించారు. తమకు అధికారులు పాఠశాలకు వెళ్లకపోతే రేషన్‌కార్డులు, ఆధార్‌కార్డులు రద్దవుతాయని చెప్తున్నారని, తమకు ప్రభుత్వ పథకాలు వద్దని ఆందోళన ఉధృతం చేశారు. అధికారులు నచ్చచెప్తున్నా ససేమిరా అంటున్నారు. అధికారులు చొరవ చూపించి పాఠశాలను ఇక్కడే ఉంచాలని కోరారు.

# గూడూరు డివిజన్

## పాఠశాల విలీనంపై విద్యార్థుల ఆందోళన



బాలాయపల్లి, జూన్ 16 ప్రభాతవార్త: మండలంలోని అలిమిలి గ్రామంలోని అరుంధతివాడ ప్రభుత్వ పాఠశాలల్లో 40 మందికి పైగా విద్యార్థులు ఉన్నారు. ఎస్టి కాలనీలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో 21 విద్యార్థులు ఉన్నారు. అయితే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీసుకున్న మోడ్రన్ స్కూల్ విధానంలో అలిమిల్లి గ్రామంలో ఉన్న 60 మంది విద్యార్థులను మోడ్రన్ స్కూల్‌గా నెలకొలపాలని నిర్ణయించి మా పాఠశాలలను విలీనం చేశారని విద్యార్థులు వాపోయారు. పాఠశాల విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ అయినా ఇరువురు సురేష్ కుమార్ బాలాయపల్లి మండలం ఇన్చార్జి ఎంపీడీవో వినీల్ కుమార్‌కు మరియు ఎంఈఓ వెంకటేశ్వర్లుకి అర్జీలు ఇచ్చి మా గ్రామంలో పిల్లలు అత్యధిక సంఖ్యలో ఉన్నారు. మా గ్రామం నుంచి ఒక కిలోమీటర్ దూరంలో వెంకటరెడ్డిపల్లి పాత ఊరు స్కూలు యందు సుమారు 20 మంది పిల్లలు ఉన్నారు.

## మా సమస్యలు వెంటనే పరిష్కరించండి



గూడూరు, జూన్ 16 ప్రభాతవార్త : మున్సిపల్ ఇంజనీరింగ్, పారిశుధ్య కార్మికులకు జీతాలు పెంచాలని 2018 తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఇచ్చిన రాతపూర్వక ఒప్పందంలో సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు. సోమవారం శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్ నివాసం వద్ద ఏ.పీ.మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సి.ఐ.టి.యు) అనుబంధం ఆధ్వర్యంలో గూడూరు మున్సిపల్ కార్మిక సంఘం కార్యదర్శి ధారా కోటేశ్వరరావు సమ్మె నోటీసు సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గూడూరు పట్టణం సి.ఐ.టి.యు ప్రధాన కార్యదర్శి బి.వి.రమణయ్య, ప్రాంతీయ కార్యదర్శి జోగి శివకుమార్, కమిటీ సభ్యులు జి.మణి, యన్. వెంకటరమణ, ఆర్.ఆనంద్,పి. రాజ,పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు. ఫోటో

## చెందోడు హైస్కూల్‌కు అప్‌గ్రేడ్ అయినా వసతులు లేవు

కోట, జూన్ 16 ప్రభాతవార్త: కొత్త విద్యా సంవత్సరంలోనూ కోట మండలం చెందోడు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను హైస్కూలుగా అప్‌గ్రేడ్ చేసినా వసతులు మాత్రం సమకూరలేదు. స్కూల్లో పాత కష్టాలే కనిపిస్తున్నాయి. ఈ నెల 12 నుంచి పాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. వేసవి సెలవుల్లో బడిని బాగు చేయించి ఉంటారని ఆశించిన విద్యార్థులకు నిరాశే మిగిలింది. గత వైసీపీ హయాంలో చేపట్టిన నాడు-నేడు పనులు అసంపూర్తిగానే ఉన్నాయి. కేవలం ఐదు గదుల్లో 1 నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులు ఎక్కడ కూర్చొని పాఠాలు వినాలని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. కొన్ని గదులు అసంపూర్తిగా ఉన్నాయి. అదేవిధంగా చిట్టేడు, కేశవరం, కోట, నెల్లూరుపల్లి కొత్తపాలెం తదితర గ్రామాల్లో కూడా భవనాలు అసంపూర్తిగా ఉండటంతో విద్యార్థులు వరండాలోనే చదువుకోవాల్సిన పరిస్థితి ఉంది. అటు వానకు, ఇటు ఎండకు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.

## పోర్టు పనులు వెంటనే ప్రారంభించాలి : చింతా




నాయుడుపేట, జూన్ 16 ప్రభాతవార్త: దుగరాజ పట్నం పోర్టు పనులను ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని మాజీకేంద్రమంత్రి చింతా మోహన్ డిమాండ్ చేశారు. ఆయన సోమవారం నాయుడుపేట అంబేద్కర్ విగ్రహం వద్ద దుగరాజ పట్నం పోర్టు పనులను కూటమి ప్రభుత్వం పట్టించుకోవడంలేదని కాంగ్రేస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లడుతూ ప్రపంచంలో ఉన్న అతిపెద్ద పోర్టుల్లో ఐదవ పోర్టుగా దుగరాజపట్నం పోర్టును అభివృద్ధి చేసేందుకు అప్పట్లో కాంగ్రేస్‌పార్టీ విభజన చట్టంలో పొందుపరచడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రేస్‌పార్టీ నాయకులు,కార్యకర్తలు,అబిమానులు,తదితరులు ఉన్నారు.

## రైతుసేవే మాధవసేవ వ్యవసాయ అధికారి



చిట్టమూరు, జూన్ 16 ప్రభాతవార్త: దేశానికి అన్నం పెట్టే రైతన్నలకు సేవ చేయడమే దేవుని సేవగా భావించాలని చిట్టమూరు వ్యవసాయ అధికారి నిరంజన్ కుమార్ విఏఏ లకు సూచించారు. చిట్టమూరులో పదవి బాధ్యతలు చేపట్టిన ఆయన సోమవారం మండల కేంద్రంలోని వ్యవసాయ రైతు సేవ కేంద్రంలో విఏఏలు,ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో సమావేశమై పలు సూచనలు సలహాలు అందించారు. వివిధ పనులపై కార్యాలయాలకు వచ్చే రైతులు పట్ల విఏఏలు మానవతా దృక్పథంతో వ్యవహరించి వారికి మెరుగైన సేవలు అందించే విధంగా ముందుకు సాగాలన్నారు. ఈనెల 20వ తేదీ మొదటి విడత అన్నదాత సుఖీభవ నగదు రైతుల ఖాతాల్లో జమ కానున్న నేపథ్యంలో రైతుల నుంచి వేలిముద్రల ప్రక్రియ వేగవంతం చేసి 19వ తేదీ కల్లా పూర్తి చేయాలన్నారు. అనంతరం నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన వ్యవసాయ అధికారి నిరంజన్ కుమార్‌ను వ్యవసాయ సిబ్బంది, ప్రకృతి విభాగ సిబ్బంది శాలువాలు, పూలమాలతో సన్మానించి సత్కరించారు.

## మాజీ ఎంపీటీసీ మృతికి సంతాపం తెలిపిన మాజీ ఎమ్మెల్యే



దొరవారి సత్రం జూన్ 16 ప్రభాతవార్త:: గొల్లపాలెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ గుర్రం మస్తానయ్య 85 సంవత్సరాలు అనారోగ్యం కారణంతో మృతి చెందినవాడు ఈ విషయం తెలుసుకున్న సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మస్తానయ్య మృతి దేహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు గుర్రం మస్తానయ్య రాజకీయ అనుభవ కలిగిన వ్యక్తిని కొనియాడారు.

## రైతులకు సబ్సిడీపై అవగాహన



పెళ్లకూరు, జూన్ 16 ప్రభాతవార్త : మండలంలోని పెళ్లకూరు పంట పొలాలలో సోమవారం సబ్ డివిజన్ నూతన వ్యవసాయ సంచాలకుడు ఎం.నాగార్జున ఆధ్వర్యంలో వ్యవసాయ అధికారిని సిహెచ్ విజయభారతి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం నుండి రైతులకు ఉన్న సబ్సిడీలు విత్తన సదుపాయాలు వ్యవసాయ పనిముట్లను సబ్సిడీలో ఎలా పొందాలి అనే విషయాల పట్ల అవగాహన కల్పించారు.

## కూటమి ప్రభుత్వం విఫలం : కిలివేటి



నాయుడుపేట, జూన్ 16 ప్రభాతవార్త: సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విపలమైందని సూళ్ళూరు పేట మాజీఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆరోపిం చారు. ఆయన సోమవారం నాయుడుపేట పట్టణం లోని వైసిపి క్యాంపు కార్యాలయంలో ఆ పార్టీ నాయకు లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లడుతూ సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబునాయుడు సూపర్‌సిక్స్ పథకాలు పేరుతో మరోసారి ప్రజలను వెన్నుపోటు పొడిచాడన్నారు. రాష్ట్రంలో పెన్షన్లు, తల్లికి వందనం అరకొరగా ఇవ్వడం తప్ప మిగిలిన హామిలు ఊసే ఇప్పటివరకు లేదని ఎద్దేవా చేశారు. ఈకార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షుడు కలికి మాధవరెడ్డి, మాజీ సహకార బ్యాంక్ చేర్మెన్ కామిరెడ్డి సత్యానారాయణరెడ్డి, కామిరెడ్డి రాజారెడ్డి, తంబిరెడ్డి సుబ్రమణ్యంరెడ్డి, జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి మిత్ర పంపిణీ



ఓజిలి, జూన్ 16 ప్రభాతవార్త: మండలం పున్నేపల్లి గ్రామంలో సోమవారం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నందు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్‌లు, డిక్షనరీలును పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. వెంకటేశ్వర్లు, విజయకుమార్ నాయుడు హాజరై వారి చేతుల మీదగా పాఠ్య పుస్తకాల పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గ్రామస్తులు, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అంతరిక్ష పరిశోధన కేంద్రానికి బాంబు బెదిరింపు!

నాయుడుపేట,జూన్ 16 ప్రభాతవార్త : శ్రీహరికోటలోని భారత అంతరిక్ష ప్రయోగ పరిశోధన కేంద్రంలో బాంబు బెదిరింపు ఫోన్‌కాల్ రావడంతో అధికారులు అప్రమత్తమైయ్యారు. చైన్నైలోని సిఐఎస్ఎఫ్ కమాండెంట్ కార్యాలయానికి సోమవారం తెల్లవారు జామున బాంబు బెదిరింపు కాల్ వచ్చినట్లు షార్ అధికారులు తెలిపారు. దీంతో శ్రీహరికోట భద్రత అధికారులు అప్రమత్తమై శ్రీహరికోటలోని షార్ అంతరిక్ష ప్రయోగ పరిశోధన కేంద్రం, చుట్టుపక్కల అటవి ప్రాంతాల్లో సిఐఎస్ఎఫ్ టీమ్స్,బీడిటీమ్,స్థానిక పోలీసు బలగాలతో అణువణువునా గాలింపు చర్యలు చేపడుతున్నారు. బాంబు బెదిరింపు కాల్ రావడంతో షార్‌తోపాటు చుటుపక్కల గ్రామాల ప్రజలు ఉలిక్కిపడ్డారు. బాంబు ఆచూకి తెలియక పోవడంతో షార్

## దాడి కేసులో ముద్దాయిలకు జైలు శిక్ష

శ్రీకాళహస్తి రూరల్,జూన్ 16 ప్రభాతవార్త: మండలంలోని వాగివేడు గ్రామానికి చెందిన రమణయ్య కుమారుడు అశోక్ గత 2019 సంవత్సరం రాత్రి ఇంటికి వెళ్ళుతున్న సందర్భంగా ఐదు మంది దాడి చేయడం జరిగింది. దీనిపై అప్పట్లో ముద్దాలైన ఉదయ్‌కుమార్, సునీల్ కుమార్, బాలాజీ, శ్రీనివాసులు, సతీష్ వీరిపై శ్రీకాళహస్తి రూరల్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగింది. సదరు కేసు నందు శ్రీకాళహస్తి డిఎస్పీ నరసింహమూర్తి ఆధ్వర్యంలో కోర్టు నందు సాక్షులను ప్రవేశపెట్టగా, ఎపిపి నాయిమ్ మున్నిషా వాదనలతో ఏకీభవించిన అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జె.కృష్ణప్రియ వారికి ఆరు నెలలు జైలు శిక్షణ, పదివేలు రూపాయలు జరిమానా విధించారు. ఈ సందర్భంగా కోర్టు కానిస్టేబుల్ లోకనాధంకు డిఎస్పీ అభినందనలు తెలిపారు.

## ఎమ్మెల్యే చొరవతో...దుబాయ్ నుంచి స్వస్థలానికి యువకుడు



చిత్తూరురూరల్, జూన్ 16 ప్రభాతవార్త: ఏడారి దేశంలో చిక్కుకున్న యువకుడికి చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ అండగా నిలిచి దుబాయ్ నుంచి సురక్షితంగా చిత్తూరుకి రప్పించడంతో ఆ యువకుడు సోమవారం ఎమ్మెల్యేను కలసి కృతజ్ఞతలు తెలిపారు. చిత్తూరు చెర్లోపల్లికి చెందిన దిలీప్‌ను కొందరు మెకానిక్ ఉద్యోగం ఇప్పిస్తామని కొన్ని నెలల క్రితం దుబాయ్‌కు పంపడం జరిగిందని, తీరా అక్కడికి వెళ్లిన తర్వాత వెట్టిచాకిరి పనులు చేయిస్తూ, సరైన తిండి పెట్టకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొన్నట్లు పేర్కొన్నారు, ఈ పరిస్థితుల్లో తనను కాపాడాలని స్థానిక దేశం నాయకులు ద్వారా చిత్తూరు ఎమ్మెల్యేను సంప్రదించగా.. దుబాయ్‌లోని ఇండియన్ ఎంబసితో మాట్లాడి తనను సురక్షితంగా దుబాయ్ నుంచి ఇండియాకి రప్పించడం జరిగిందన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏజెంట్ల మాయమాటలు నమ్మి లక్షల రూపాయలు ఖర్చు పెట్టి మోసపోతున్నారనీ, ప్రతి ఒక్కరు సరైన పత్రాలతో ప్రభుత్వశాఖల ద్వారా విదేశాలకు వెళ్లేందుకు ప్రయత్నించాలని పేర్కొన్నారు.

## మున్సిపల్ కార్మికులు నిరసన



పలమనేరు,జూన్ 16 ప్రభాతవార్త: మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ కార్మికుల వారి వేతనాలు పెంచాలంటు సమ్మెకు పిలుపునిస్తూ సోమవారం నిరసన వ్యక్తం చేశారు.ఈ మేరకు స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ భవాని,మున్సిపల్ కమీషనర్ రమణారెడ్డిలకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ..ఔట్ సోర్సింగ్ పద్ధతిపై మున్సిపల్ కార్యాలయంలో ఇంజనీరింగ్ విభాగంలో ఉద్యోగులుగా పనిచేస్తున్న టిక్నికల్ కార్మికులకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన సంక్షేమ పథకాలు మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ కార్మికులకు అమలు చేయాలని కోరారు. మున్సిపల్ రంగంలో ఔట్ సోర్సింగ్ కార్మికులదరికి రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్ రూ.10లక్షలు అమలు చేయాలని కోరారు.కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటికో పారిశ్రామికవేత్త సిఎంఆశయం

### ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం




కుప్పం, జూన్ 16 ప్రభాతవార్త : రాష్ట్రంలో ఉన్న ప్రతి ఇంటికో పారిశ్రామికవేత్త రావాలనేది సిఎం చంద్రబాబు నాయుడు ఆశయమని ఆర్టీసీ వైస్‌చైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. సోమవారం స్థానిక మండల కార్యాలయంలో సొసైటీ ఫర్ ఎంటర్‌ప్ర్యూనర్స్ అండ్ ఎంప్లాయ్‌మెంట్ డెవలప్‌మెంట్ ఆంధ్రప్రదేశ్ (సీడాప్) అధ్వర్యంలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఔత్సాహిక పారిశ్రామికవేత్త లకు తగు ప్రోత్సహం అందిస్తుందన్నారు. అన్ని అనుమతులను సింగిల్‌విండో విధానంలో మంజూరు చేస్తుందన్నారు. చంద్రబాబు బ్రాండ్ ఇమేజ్‌తో రాష్ట్రానికి పారిశ్రామికవేత్తలు వస్తున్నారన్నారు. కుప్పం ప్రాంతంలో కూడా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ముందుకొచ్చి స్థానికంగా పలువురికి ఉపాధి కల్పించేలా పరిశ్రమల ఏర్పాటుకు చొరవ చూపాలన్నారు. సీడాప్ డిజిఎం సరితారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం సీడాప్ తరపున అందించే వివిధ రకాల రాయితీలను వివరించారు. పరిశ్రమల ఏర్పాటుకు చేపట్టాల్సిన చర్యల గురించి పలువురు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ అనిల్, మండల టిడిపి అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, కడ సభ్యులు వెంకటేష్, సుగుణమ్మ, మాజీ ఎఎంసి ఛైర్మన్ సత్యేంద్రశేఖర్, క్లస్టర్ ఇన్‌చార్జ్ మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి ఆశీస్సులతోనే తప్పిన గండం !

### -కేంద్రమంత్రి గోయల్ పర్యటనకు ముందే హెలికాప్టర్‌లో లోపం



తిరుమల,జూన్ 16ప్రభాతవార్తప్రతినిధి: అహమ్మదాబాద్‌లో విమానం కూలిన ఘటన..వరుసగా హెలికాప్టర్ ప్రమాదం, విమానాలు సాంకేతిక లోపాలు భయపెడుతున్న సమయంలో కేంద్రమంత్రి పీయూష్‌గోయల్ ఎక్కిన హెలికాప్టంలో సాంకేతిక లోపం తలెత్తడంతో ఆయన క్రిందకుదిగేశారు. హెలికాప్టర్ రన్ కావడానికి ముందే పైలట్ లోపం గుర్తించడంతో దేవుని ఆశీస్సులతో ప్రమాదం తప్పిందనేది తిరుపతివాసుల విశ్వాసం. తిరుపతిజిల్లా పర్యటనలో సోమవారం ఉదయం కేంద్రమంత్రి పీయూష్‌గోయల్ కృష్ణపట్నం పోర్టు వెళ్ళాల్సి ఉంది. ఇందుకు విమానాశ్రయంలో ఆయన హెలికాప్టర్ ఎక్కిన తరువాత పైలట్ సాంకేతిక సమస్యను గుర్తించారు. దీంతో ఆయన భద్రత సిబ్బందికి సమాచారం ఇచ్చారు. సాంకేతిక సమస్యతో భద్రత కారణాల రీత్యా ప్రయాణం మంచిదికాదని పైలట్ తెలిపారు. హెలికాప్టర్ ఎక్కిన తరువాత సాంకేతిక సమస్య ఉందని గుర్తించడంతో పర్యటన అర్థాంతరంగా రద్దయ్యింది.

## మృతులకు... గీతం చిన్నారులు నివాళులు



తిరుపతి విద్య, జూన్ 16 ప్రభాతవార్త : అహ్మదాబాద్ లో జరిగిన ఘోర విమాన ప్రమాద ఘటనలో మరణించిన వ్యక్తుల ఆత్మకు శాంతి చేకూరాలని సోమవారం భవాని నగర్‌లోని గీతం విద్యార్థులు నివాళులర్పించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కిన్నెర శ్రీదేవి మాట్లాడుతూ ప్రపంచంలో జరిగే ప్రతి సంఘటనలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించామన్నారు.పాఠశాల కరస్పాండెంట్ తమ్మినేని వేంకటేశ్వర్లు మాట్లాడుతూ అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాద ఘటన ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురి చేసిందని సంతాపాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గీతం పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కట్టడి చేయకుంటే కష్టమే!



శ్రీకాళహస్తి,జూన్ 16 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో సంస్కరణలు కట్టుదిట్టంగా అమలు చేయకుంటే రాబోయే రోజుల్లో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారకతప్పదనే విషయాన్ని అధికారులు గ్రహించాలి. సంస్కరణలు అయితే ప్రవేశ పెడుతున్నారు. కానీ అవి ఎంత వరకు అమలు జరుగుతున్నాయనే దిశగా పరిశీలనలు జరగటం లేదు. అంతేకాక అభిషేకాలకు అనుమతిస్తున్న భక్తుల సంఖ్య కూడా అధికంగా ఉంటుంది. ఒక్కొక్క కాలంలో అభిషేకాలకు 10 టిక్కెట్లు జారి చేస్తే భక్తులు ప్రశాతంగా దర్శనం చేసుకుంటారు. 50 మందిని అనుమతిస్తే అభిషేకానికి రూ.1000, మహాన్యాసం టిక్కెట్లు రూ.1500 ఉచెల్లించిన భక్తులకు సామాన్యభక్తుల కన్నా దారుణంగా రెప్పపాటు దర్శనంతో సరిపెట్టుకొని అసంతృప్తితో వెనుదిరుగుతున్నారు. సోమవారం ఉదయం మూడు కాలాల అభిషేకాలకు 160 మందిని అనుమతించారు. మహాన్యాస ఏకాదశ రుద్రాభిషేకానికి 38 మందిని అనుమతించారు. అంటే ఒక్కొక్క టిక్కెట్టుకు ఎంత మందిని అనుమతిస్తున్నారో పరిశీలించుకోవాలి. అభిషేకాలు చేయించుకునే వారు 'సంకల్పంతో' సరిపెట్టుకునే పరిస్థితి ఏర్పడింది. స్వామి అమ్మవార్ల మూలవిరాట్టు దర్శనం కన్నా సంకల్పంకే పరిమితమౌతున్నారు.